Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
30-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 130

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## రేవంత్, ఉత్తమ్, కోమటిరెడ్డి మధ్య

# సయోధ్య కుదిరినట్టేనా..?

### వాళ్లంతా కలిసిపోయినట్టేనా..!

### వాళ్లలో మార్పు... కొంచెం కొంచెంగా కనిపిస్తోంది

కాంగ్రెస్ పార్టీలో ఏదైనా సాధ్యమే అన్న నానుడి వినిపిస్తోంది.

హస్తం పార్టీలో ఉన్న స్పెషాలిటీ అదే.

ఉప్పు, నిప్పులా ఉన్న రేవంత్‌రెడ్డి, ఉత్తమ్, కోమటిరెడ్డి.

వాళ్లలో మార్పు... కొంచెం కొంచెంగా కనిపిస్తోంది.

ఫార్ములా వర్కౌట్ అయినట్టు ఉంది.



క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో

సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నది సాధించినట్టే ఉన్నారు. మంత్రులు, పార్టీ నేతలతో చిన్న చిన్న విభేదాలు ఉన్నా... ఒక అడుగు తగ్గయినా అందరినీ కలుపుకుపోతానని చెప్పారాయన. ఇప్పుడు అదే జరిగినట్టు ఉంది. ఉప్పు-నిప్పులా ఉండే రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మధ్య సయోధ్య కుదిరినట్టు కనిపిస్తోంది. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డిపై కారాలు మిరియాలు నూరిన కోమటిరెడ్డి, ఉత్తమ్... ఇప్పుడు చల్లబడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ముందుకు వెళ్తున్నట్టు తెలుస్తోంది. వాళ్లలో మార్పు... కొంచెం కొంచెంగా కనిపిస్తోంది. అదంతా ఎలా సాధ్యమైంది అంటే.. కాంగ్రెస్ పార్టీలో ఏదైనా సాధ్యమే అన్న నానుడి వినిపిస్తోంది. పార్టీలో నేతలు ఇప్పుడు కొట్టుకుంటారు... రేపు కలిసిపోతారు. హస్తం పార్టీలో ఉన్న స్పెషాలిటీ అదే. ఉప్పు, నిప్పులా ఉన్న రేవంత్‌రెడ్డి, ఉత్తమ్, కోమటిరెడ్డి మధ్య కూడా ఈ ఫార్ములా వర్కౌట్ అయినట్టు ఉంది.

- మిగతా 2వ పేజీలో



# 16 రోజులు జైల్లో నరకం చూశా

### సీఎం రేవంత్‌రెడ్డి భావోద్వేగం..

కూతురి పెళ్లి ఉన్నా... తనకు మధ్యంతర బెయిల్ రాకుండా చేశారు.

కోర్టు కండిషనల్ బెయిల్ ఇస్తే.. కూతురి పెళ్లి లగ్నపత్రిక రాసుకుని..

అక్కడి నుంచి చర్లపల్లి జైలుకు వెళ్లానని చెప్పారు.

చర్లపల్లి జైల్లో నక్సలైట్లు, తీవ్రవాదులు ఉండే డిటెన్షన్ సెల్లో ఉంచారు.

ఒక్క రాత్రి కూడా నిద్రపోకుండా కూర్చున్నా

నన్ను వేధించారన్న కోపం ఉన్నా...

ఆ కోపాన్ని దిగమింగుకుని..

రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తున్నా..సీఎం రేవంత్

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : సీఎం రేవంత్‌రెడ్డి.. తన జైలు జీవితాన్ని ఒకసారి గుర్తుచేసుకున్నారు. అసెంబ్లీ సాక్షిగా.. తన ఆవేదన చెప్పుకున్నారు. గత ప్రభుత్వం.. తనను జైల్లో పెట్టి ఎంత నరకం చూపించిందో కళ్లకు కట్టినట్టు చెప్పారు. అసలు ఆయన.. సభలో అప్పటి రోజులను ఎందుకు గుర్తుచేసుకున్నారు..? ఇప్పుడెందుకు అంత ఆవేదనగా మాట్లాడారు...? అసలు ఏం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి ఏమన్నారో.. ఒకసారి చూద్దాం.బీఆర్ఎస్ హయాంలో తనను 16 రోజులు జైల్లో నిర్బంధించి... ఎవరినీ కలవనివ్వకుండా వేధించారని చెప్పారు .

మిగతా 2లో

## వైఎస్ షర్మిలపై

# పెరుగుతున్న వ్యతిరేకత..!

కాంగ్రెస్‌ను వీడుతున్న కడప నేతలు...

రాజీనామాలు చేస్తూ.. షర్మిల తీరుపై విమర్శలు..

వ్యక్తిగత ఎజెండాతో ముందుకు వెళ్తుంది.

కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన అఫ్జల్‌ఖాన్..

అఫ్జల్‌ఖాన్ కాంగ్రెస్ తరపున పోటీ చేయడం.

ముస్లింల ఓట్లు చీలిపోయాయని సమాచారం.

ఓట్లు చీలడం వల్ల... కంచుకోట అయిన కడపలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలిందని విశ్లేషకులు భావిస్తున్నారు.



**క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో :** వైఎస్ షర్మిల.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు. అన్న వైఎస్ జగన్‌తో విభేదించి... ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరి.. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పదవి చేపట్టింది.

మిగతా 2లో



# టీడీపీకి కొరకరాని కొయ్యలా కొలికపూడి..!

సొంత పార్టీకే రెబల్‌గా మారుతున్నారా...?

వైసీపీ హయాంలో రాఘురామకృష్ణంరాజు పాత్ర పోషిస్తున్నారా..?

పార్టీ హైకమాండ్‌కే అల్టిమేటం ఇచ్చారంటే... ఆయన ఉద్దేశం ఏంటి...?

ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానని హెచ్చరిక..!

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీరు టీడీపీకి ఇబ్బందిగా మారారు..

**క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో :** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు... వైసీపీ హయాంలో రాఘురామకృష్ణంరాజు పాత్ర పోషిస్తున్నారా..? సొంత పార్టీకే రెబల్‌గా మారుతున్నారా...?

మిగతా 2లో

## సన్నబియ్యం పంపిణీ

# చారిత్రాత్మక నిర్ణయం

దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ

సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం

నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం

పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

సూర్యాపేట,క్రైమ్ మిర్రర్,:సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని,

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఐపీఎస్ అధికారి దుర్మరణం!

మహారాష్ట్ర నుంచి బయల్దేరి శ్రీశైలం వెళ్తున్న కారు.

పీకేట్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు..!

ఇన్నోవా కారును ఎదురుగా వచ్చిన బస్సు ఢీ కొట్టింది.



మిగతా 2లో




# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి



మిగతా 2లో

టిడిపిలో కార్యకర్తలే ఫస్ట్..

తరవాతే నాయకులు

మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము

పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి





# రేవంత్, ఉత్తమ్, కోమటిరెడ్డి మధ్య సయోధ్య కుదిరినట్టేనా..?

(మొదటి పేజీ తరువాయి)

న్నికలకు ముందు... కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. అయితే... పార్టీలో సీనియర్ నేతలుగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అది నచ్చలేదు. దీంతో... రేవంత్‌రెడ్డిపై అక్కసు వెళ్లగక్కారు. పీసీసీ చీఫ్ పదవిని కొనుకున్నారని కూడా ఆరోపించారు కోమటిరెడ్డి. అంతేకాదు.. అప్పట్లో పీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు ప్లాన్ చేస్తే.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. తమ జిల్లాల్లో తామే చేస్తామని.. పీసీసీతో పనిలేదని గట్టి కామెంట్లు చేశారు. సీఎంగా రేవంత్‌రెడ్డిని నియమించడం కూడా వారికి అంతగా నచ్చలేదనే చెప్పాలి. అయితే... ఇప్పుడిప్పుడే అంతా సెట్ అవుతున్నట్టు కనిపిస్తోంది.

పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డిని తన నియోజకవర్గంలోకి రావొద్దన్న మంత్రి కోమటిరెడ్డి... ఇప్పుడు స్వయంగా ఆహ్వానం పలుకుతున్నారు. సొంతూరు బ్రహ్మణవెల్లంలో రిజర్వాయర్ ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ నల్లగొండలో సభ పెట్టించారు. ఇక.. ఉత్తమ్ కుమార్‌రెడ్డి కూడా నెమ్మదిగా మారుతున్నట్టు కనిపిస్తోంది. ఉగాది సందర్భంగా... రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ నుంచే ప్రారంభించబోతున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. అంతేనా... మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ దర్శనానికి కూడా రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. అంటే... విభేదాలు పక్కన పెట్టి కలిసి నడవాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మధ్య సయోధ్య చూసి... తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు తెగ సంతోషపడిపోతున్నారు. ఇక అన్నీ మంచి రోజులే అని సంబరపడిపోతున్నారు. ఈ సయోధ్య.. చివరి వరకు ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం.

# 16 రోజులు జైల్లో నరకం చూశా

(మొదటి పేజీ తరువాయి)



సీఎం రేవంత్‌రెడ్డి. అనుమతి లేకుండా డ్రోన్ ఎగరవేసినందుకు.. కేసు పెట్టారని చెప్పారు. 500 రూపాయల ఫైన్‌తో... స్టేషన్ బెయిల్ రావాల్సిన కేసులో... అధికార దుర్వినియోగం చేసి తనను జైలుకు పంపారన్నారు రేవంత్‌రెడ్డి. చర్లపల్లి జైల్లో నక్సలైట్లు, తీవ్రవాదులు ఉండే డిటెన్షన్ సెల్లో ఉంచారన్నారు. ఏడు అడుగుల గదిలో... మూడున్నర అడుగులు పడుకునే దిమ్మె.. చిన్న బాత్‌రూమ్ మాత్రమే ఉన్నాయని.. ఆ గదిలో 16 రోజులు ఉంచారని చెప్పారు. ఒక్క ఖైదీ కూడా కనిపించకుండా.. ఎవరినీ కలవనివ్వకుండా తనను నిర్బంధించారని అన్నారు. నన్ను వేధించారన్న కోపం ఉన్నా... ఆ కోపాన్ని దిగమింగుకుని.. రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తున్నానని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. రాత్రి నిద్రపోయే సమయంలో కూడా లైట్లు ఆర్పకుండా వేధించారన్నారు. ట్యూబ్‌లైట్ల చుట్టూ పురుగులు తిరుగుతుంటే... వాటిని తినడానికిపెద్ద పెద్ద బల్లులు వస్తుంటే.. ఒక్క రాత్రి కూడా నిద్రపోకుండా కూర్చున్నానని చెప్పారు. లైట్లు ఆపమని కానిస్టేబుల్‌కు చెప్పినా... పై నుంచి ఆదేశాలు ఉన్నాయి... ఆపడం కుదరదని చెప్పారన్నారు. రాత్రిళ్లు నిద్రలేకుండా.. పొద్దున గది నుంచి బయటకు వదిలినప్పుడు.. చెట్టు కింద నిద్రపోయానన్నారు. తనను అన్ని కష్టాలు పెట్టినా... కోపం ప్రదర్శించడంలేదన్నారు రేవంత్‌రెడ్డి. ఇప్పుడు పవర్ ఉందికదా అని కక్ష సాధింపు చర్యలకు దిగడంలేదని చెప్పారాయన. దేవుడు ఉన్నాడు... తనను ఇబ్బంది పెట్టినోళ్లను ఆయనే చూసుకుంటారని జైల్లో ఉన్నప్పుడే అనుకున్నానని చెప్పారు. అనుకున్నట్టుగానే... తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజే... తనను ఇబ్బంది పెట్టిన వాళ్లు.. ఆస్పత్రిలో చేరారన్నారు.

కూతురి పెళ్లి ఉన్నా... తనకు మధ్యంతర బెయిల్ రాకుండా చేశారనన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్టు కండిషనల్ బెయిల్ ఇస్తే.. కూతురి పెళ్లి లగ్నపత్రిక రాసుకుని.. అక్కడి నుంచి చర్లపల్లి జైలుకు వెళ్లానని చెప్పారు. రాజకీయ కక్ష సాధింపులు అని మాట్లాడేవారు... ఆ కక్ష సాధింపులు చేస్తున్నది ఎవరో తెలుసుకోవాలన్నారు. కొంతమందికి డబ్బులు ఇచ్చి... కిరాయి మనుషులను పెట్టించి.. పచ్చి బూతులు మాట్లాడించినా... తాను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తాను కక్ష సాధించాలని అనుకుని ఉంటే... ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబంలో ఒక్కరు కూడా బయట తిరిగేవారు కాదని.. అందరూ చర్లపల్లి జైల్లో ఉండేవారన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఐపీఎస్ అధికారి దుర్మరణం!

(మొదటి పేజీ తరువాయి)



క్రైమ్ మిర్రర్, అచంపేట్ : తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఐపీఎస్ అధికారి దుర్మరణం చెందారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం శ్రీశైలం హైవేలో పగవరపల్లి?, దోమల పెంట మధ్యలో ఆక్టోపస్ వ్యూ పాయింట్ సమీపంలో ఎదురుగా వస్తున్న బస్సును కారు ఢీకొట్టింది. అయితే ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. అందులో మహారాష్ట్రకు చెందిన డాక్టర్ సుధాకర్ పటేల్ ఐపీఎస్ అధికారి ఉన్నట్లు గుర్తించారు. ఆయన బంధువు భగవత్ కిషన్ రావు పాటిల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరంతా కారులో మహారాష్ట్ర నుంచి బయల్దేరి శ్రీశైలం వెళుతున్నట్లుగా సమాచారం. ఈ ప్రమాదంలో గాయపడిన మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల అటవీ ప్రాంతం దోమల పెంట గ్రామానికి సుమారు ఐదారు కిలోమీటర్ల దూరంలో శనివారం మధ్యాహ్నం ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదం పై ఈగలపెంట ఎస్సై వీరమల్లు సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కొందరు శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఇన్నోవా కారులో వెళు_న్నారు. సరిగ్గా దోమల పెంట గ్రామ సమీపంలోకి రాగానే శ్రీశైలం వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న పీకేట్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, ఇన్నోవా కారు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇన్నోవా కార్ లో ఉన్న ఇద్దరికీ బలమైన గాయాలు అయ్యాయన్నారు.వెంటనే ఆ ఇద్దరు క్షతగాత్రులను ఒక ప్రైవేటు అంబులెన్స్ తో పాటు ఈగల పెంట ఎస్సై పోలీసు వాహనంలో అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం పంపించారు క్షతగాత్రులలో ఒకరు డాక్టర్ సుధాకర్ పటేల్ ఐపీఎస్ మహారాష్ట్ర, రాజేంద్రనగర్ పోలీస్ అకాడమీలో విధులు నిర్వహిస్తున్నారని, ఈయనకు తల పై బలమైన గాయాలు అయినట్లు సమాచారం. మరొక వ్యక్తి భగవత్ కృష్ణారావు రెండు కాళ్లకు బలమైన గాయాలు అయ్యాయని సమాచారం. అచ్చంపేట ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ప్రధాన రహదారి వెల్దండ సమీపంలో ఉన్న ఎన్నం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు.

# టీడీపీకి కొరకరాని కొయ్యలా కొలికపూడి..!

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ హైకమాండ్‌కే అల్టిమేటం ఇచ్చారంటే... ఆయన ఉద్దేశం ఏంటి...? తనను ఏమీ చేయలేరన్న ధీమానా...? ఏమో... కొలికపూడి తీరు చూస్తే మాత్రం అలాగే అనిపిస్తోంది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీరు టీడీపీకి ఇబ్బందిగా మారుతోంది. ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచీ... పార్టీకి తలనొప్పులు తెచ్చిపెడుతున్నారు ఆయన. ఏదో ఒక వివాదం సృష్టిస్తూనే ఉన్నారు. సొంత పార్టీ నేతలపైనే చర్యలకు డిమాండ్ చేస్తున్నారు. మహిళను వేధించిన.... స్థానిక టీడీపీ నేత, ఎంఏసి మాజీ చైర్మన్ రమేష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతటితో ఆగకుండా.. పార్టీ అధిష్టానానికే అల్టిమేటం జారీ చేశారు. రమేష్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే... ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తానని హెచ్చరించారు. పార్టీలో తాను ఉండాలో... రమేష్‌రెడ్డి ఉండాలో అధిష్టానమే నిర్ణయించాలన్నారు కొలికపూడి. ఆయన తీరుతో... టీడీపీ హైకమాండ్ సీరియస్‌గా ఉంది. గత 10 నెలలుగా చోటుచేసుకున్న సంఘటనలపై సమగ్ర నివేదిక తెప్పించుకున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.. ఆ నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించారు. కొలికిపూడిపై ఎలాంటి చర్య తీసుకోవాలో చంద్రబాబుదే తుది నిర్ణయమని టీడీపీ వర్గాలు తెలిపాయి. అయితే.. కొలికపూడి విషయంలో సీఎం చంద్రబాబు కాస్త లోతుగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఆయనపై చర్యలు తీసుకుంటే.. దళిత నాయకుడిని ఇబ్బంది పెట్టారన్న చెడ్డపేరు వస్తుందేమో అని యోచిస్తున్నారు. చర్యలు తీసుకోకపోతే... కొలికపూడి మరింత రెచ్చిపోయే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలి...? ఏం చేయాలన్నది... ఆలోచిస్తోంది టీడీపీ హైకమాండ్. కొలికపూడిపై వేటు వేస్తే... వైసీపీ హయాంలో రఘురామకృష్ణంరాజు పాత్రను... ఇప్పుడు కొలికపూడి పోషిస్తారన్న భయం కూడా టీడీపీలో ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే కమిటీలు, నివేదికల పేరుతో కాలయాపన చేస్తూ... ఈ విషయాన్ని పెండింగ్‌లో పెట్టొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది.

# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి – బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు. తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ–డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ–డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు.

# వైఎస్ షర్మిలపై పెరుగుతున్న వ్యతిరేకత..!

(మొదటి పేజీ తరువాయి)



ఎన్నికల ముందు కాస్త హడావుడి చేసినా... ప్రయోజనం లేకుండా పోయింది పాపం. ఇప్పుడు.. ఆమె తలపై మరో గుదిబండ పడింది. షర్మిల తీరును సొంత జిల్లా నేతలే తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. అసలు ఏపీ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది...? షర్మిలపై వ్యతిరేకత ఎందుకు పెరుగుతోంది...?వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత... కొంత మంది కడప జిల్లా వైసీపీ నేతలు.. కాంగ్రెస్‌లో చేరారు. వాళ్లే ఇప్పుడు... ఆ పార్టీని వీడి వెళ్లిపోతున్నారు. రాజీనామాలు చేస్తూ.. షర్మిల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. దీంతో.. వైఎస్ షర్మిలకు సొంత జిల్లాలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టు అయ్యింది. వైసీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కడప జిల్లా నాయకుడు అఫ్జల్‌ఖాన్... గత ఎన్నికల్లో కడప అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. 24వేల ఓట్లు సాధించారు. ఇప్పుడు... పార్టీ అధ్యక్షురాలు తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాజీనామా చేశారు. షర్మిల.. పార్టీ బాగోగులు పక్కన పడేసి.. వ్యక్తిగత ఎజెండాతో ముందుకు వెళ్తున్నారన్నది ఆయన ఆరోపణ. అందుకే కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు చెప్పారాయన. అయితే... ఆయన ఏ పార్టీలోకి వెళ్తారు..? నెక్స్ట్ స్టెప్ ఏంటి..? అన్నది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. గత ఎన్నికల్లో అఫ్జల్‌ఖాన్ కాంగ్రెస్ తరపున పోటీ చేయడం వల్ల.. ముస్లింల ఓట్లు చీలిపోయాయని సమాచారం. ఓట్లు చీలడం వల్ల... కంచుకోట అయిన కడపలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలిందని కూడా విశ్లేషకులు భావిస్తున్నారు. అంటే... వైసీపీ ఓడిపోవడానికి అఫ్జల్‌ఖాన్ కూడా కారణమనే చెప్పాలి. కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన అఫ్జల్‌ఖాన్.. మళ్లీ వైసీపీలో చేరే అవకాశం ఉందని సమాచారం.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ. 2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు.



# హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా

## బెట్టింగ్ నిర్వహిస్తున్న దంపతుల అరెస్ట్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. పోలీసులు బెట్టింగ్ ముఠాను పట్టు-కునే క్రమంలో నిందితుల నుంచి రూ. 55,000 నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ.22 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. అంతేకాకుండా.. మొత్తం 7 అకౌంట్లను గుర్తించారు. అజయ్ గతంలోనే నాలుగు సార్లు క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో పట్టు-బడ్డాడు. అయినప్పటికీ, మరోసారి బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసులు ఈ బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న ముగ్గురు ఫంటర్లను అదుపులోకి తీసుకుని, వారిని మియాపూర్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో హైదరాబాద్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ మాఫియా భారీగా విస్తరించిందని స్పష్టమవుతోంది. అధికారులు అలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత నిఘా ఉంచాలని కోరుతున్నారు.

# రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

## ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి

**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

# అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణియంచారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌విఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు- ఎన్‌విఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉండనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.

# వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

## వరుసగా రెండ్రోజులు పండగలతో ఇబ్బందులు

## ఇప్పటికే వేయికోట్లకు పైగా పన్ను వసూళ్లు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ -టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు. గడువును ఏప్రిల్ మొదటి వారం వరకు పొడిగించాలని పలుచోట్ల వినతులు అందిస్తున్నారు. తమకు కలిసిన నేతల ముందు వివరిస్తున్నారు. ఈ నెల 31 వరకు పన్ను బకాయిలు చెల్లిస్తే 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో ఆస్తిపన్ను వసూళ్లు రూ.వెయ్యి కోట్లు దాటిందని రాష్ట్ర పురపాలక శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటివరకు రూ.1010 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైనట్లు అధికారికంగా వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలకశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

# పాస్టర్ హత్యకేసును తప్పదోవ పట్టించే యత్నం

## అంజలి ఆత్మహత్యపై సూసైడ్ నోట్ రాసినా చర్యలేవీ

## మండిపడ్డ మాజీ ఎంపి మార్గాని భరత్

**రాజమండ్రి,(క్రైమ్ మిర్రర్):** తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి గడిచిన నాలుగైదు రోజులుగా అట్టుడికి పోతుందని మాజీ ఎంపీ, వైకాపా నేత మార్గాని భరత్‌రామ్ ఆరోపించారు. మహిళలపై వేధింపులు మానభంగాలు జరుగుతున్నాయి.. పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో మంత్రి లోకేష్ బాధ్యత రహితంగా ట్వీట్ చేయటం దారుణం.. పోస్టుమార్టం రిపోర్ట్ బయటకు రాకుండానే యాక్సిడెంట్ అని ఎలా నిర్ధారించారని ప్రశ్నించారు. ఇది బాధ్యతారహిత్యం కాదా.. క్రైస్తవ సంఘాలు ఇది హత్య అని ఘోషిస్తున్నాయి.. అలాగే, ఫార్మసిస్ట్ అంజలి తన ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు సూసైడ్ నోట్లో వెల్లడించింది.. బొల్లినేని కిమ్స్ ఎంజీఎం దీపక్ ట్రాక్ రికార్డు కూడా చాలా బ్యాడ్ గా ఉంది.. అమ్మాయిని కొట్టిన ఫోటోలు కూడా త్వరలో విడుదల చేస్తామని మార్గాని భరత్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని మార్గాని భరత్ ఆరోపించారు. సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతుంది.. అమ్మాయి ఏ ఇంజక్షన్ తీసుకుందో ఆ విషయాన్ని తల్లిదండ్రులకు మూడో రోజున తెలిపారు.. తన అవయవాలు దానం చేయాలని, తాను మళ్ళీ పుట్టాలనుకోవడం లేదని సూసైడ్ నోట్ లో బాధితురాలు రాసింది.. నిందితుడు దీపక్ దీన్ని తారుమారు చేసే ప్రయత్నం చేశాడు.. ఆస్పత్రిలో సీసీ టీవీ రికార్డులను పూర్తిగా బయట పెట్టండని ఆయన డిమాండ్ చేశారు.

# రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం

## ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవ్నర్, సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేంవత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విపక్షనేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు వెసలుబాటు

## 31న పనిచేయనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది. ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది.

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

## సిఎం సుఖ్విందర్ సమక్షంలో ఎంవోయూ

## నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి

**సిమా(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు.




క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption



# స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వాస నామ సంవత్సర ద్వాదశ రాశి ఫలములు

## మేషరాశి ఫలము

చూ, చే, చో, లా (అశ్విని 4 పా.)
లీ, లూ, లే, లో (భరణి 4 పా.)
అ (కృత్తిక 1 పా.)
ఆదాయం :2
వ్యయం : 14
రాజపూజ్యం: 5
అవమానం: 7

సంవత్సరాది నుండి గురువు ద్వితీయమున మే 14 నుండి 3వ స్థాన సంచారము. శని ఈ సంవత్సరము 10,11,12 స్థానములలో సంచరించును. రాహువు 12వ ఇంట కేతువు 7వ ఇంట, జులై 21 నుండి 11వ ఇంట రాహువు 6వ ఇంట కేతువు సంచారము కలుగును.

**గురు ఫలం :** మనస్సుకు ఆనందము, కీర్తి ధనలాభము సర్వ విషయము లందు శుభ ఫలితములు కలుగుచుండుటయు ధర్మకార్యములు చేస్తారు. చివరి భాగంలో మనోవిచారము, బంధువిరోధములు, దరిద్రము, శరీరపీడ, ఉద్యోగ భంగము కలహములు కలుగును.

**శని ఫలం :** ప్రథమార్ధంలో విచారము, వివిధ రూపముల కష్టములు, చేతి వృత్తియందు చిక్కులు, రెండవ అర్ధభాగము ధనలాభము సంతానప్రాప్తి సంతోషము ప్రయత్నకార్యములందు విజయము చివరి భాగములో అపకీర్తి, నిత్యకలహములు, అనారోగ్యము అశుభ ఫలితములుండును.

**రాహువు ఫలం :** సంవత్సర ప్రథమార్ధంలో దరిద్రము, ధననష్టము, నేత్రరోగము, శత్రుమూల భయము, ద్వితీయార్ధంలో నూతన వస్తుప్రాప్తి పశులాభం, భోజన సౌఖ్యము.

**కేతువు ఫలం :** ఆరవస్థానంలో కేతువు, సూక్ష్మబుద్ధి పరాక్రమం సర్వవిషయములందు శుభఫలితము లుండును. శత్రువులను జయిస్తారు. తర్వాత, వృధా త్రిప్పుట, కృషి మూలమున స్వల్పలాభముండును.

**వ్యవసాయదారులకు :** రెండు పంటలయందు కూడా కలిసివచ్చును. కాని ఆదాయమును సమకూర్చుకొని విలువ చేయలేరు.

**ఉద్యోగస్తులు :** విద్యుక్త ధర్మనిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండవలయును.

**వ్యాపారస్తులు :** సరకులు నిలువ చేసుకున్న వారికి అధిక లాభాలు వచ్చును.

**రాజకీయాలు:** చాలా కష్టపడవలయును. వ్యతిరేకత ఉండును.

**విద్యార్థులు :** విజయాలు పొందగలరు.

**సూచన :** అశ్విని వారు : సంకటహర చతుర్థి వ్రతం పాటించండి.

**భరణి వారు :** ప్రతి శుక్రవారం మేడిచెట్టు చుట్టూ 20 ప్రదక్షిణలు చేయండి.

**కృత్తిక వారు :** సూర్యాష్టకం పఠించండి.

## వృషభరాశి ఫలము

అ ఈ ఉ ఏ(కృతిక 2, 3, 4 పా)
ఓ, వా, వీ, వూ (రోహిణి 4 పా.)
వే, వో (మృగశిర 1, 2 పా.)
ఆదాయం : 11
వ్యయం :5
రాజపూజ్యం : 1
అవమానం : 3

ఈ సంవత్సరము గురువు జన్మమున మే 14 నుండి ద్వితీయ సంచారము, శని 10వ స్థానము మరియు 11వ స్థానములయందుండుట, రాహువు 11వ ఇంట, కేతువు 5వ ఇంట, జులై 21 నుండి రాహువు 10లో కేతువు 4వ స్థానసంచారముండును.

గురు ఫలం: గౌరవహాని, ప్రభుత్వ మూలక భయము, చేయువృత్తియందు చిక్కులు, బుద్ధిచాంచల్యము, ఆపదలు కలుగును. ద్వితీయ మందున్నపుడు ఆనందము, ధనలాభం, సర్వ విషయములందు శుభఫలితములు కలుగును. ధర్మకార్యములందాసక్తి పెరుగును.

శని ఫలం: వివిధ రూపముల కష్టములు కలుగును. పాపకార్యములందనురక్తి, సమస్త విషయములందు వ్యతిరేకఫలితములు కనబడును. 11లో సంచార సమయాన సంతానప్రాప్తి, సంతోషము, ఆరోగ్యము కలుగును. ప్రయత్నకార్యములు సఫలీకృతములగును.

రాహువు ఫలం : ఎల్లప్పుడు ఆనందము, భోజనసుఖము, పశులాభము, నూతనవస్తుప్రాప్తి, కష్టములు తొలగిపోవుట మొదలగు శుభఫలితములు కలుగును.

కేతువు ఫలం: అస్థిరబుద్ధి, స్త్రీమూలక కలహకారణములు, శరీరమున వాతము పెరుగుట, సంతానముతో విరోధము, ప్రభుత్వముతో సన్మానము, అకాల భోజనం.

వ్యవసాయదారులకు: ఋణబాధలనుండి బయటపడతారు. పట్టుదలతో పనిచేయవలసి ఉంటుంది. రెండవ పంట లాభించును.

ఉద్యోగస్తులు : మానసిక ఉత్సాహములు అంతంత మాత్రంగా ఉంటాయి. ఆర్థిక లాభముంటుంది.

వ్యాపారస్తులు : అభివృద్ధి కనిపించును. నాణ్యతను గుర్తించవలెను.

రాజకీయాలు : అధికార పదవులు వచ్చే అవకాశములు కలవు. ప్రజలలో తిరుగవలెను.

విద్యార్థులు : విదేశీ విద్యకు అవకాశములున్నవి. పూర్తి ప్రయత్నాలు చేయవచ్చు.

సూచన : కృత్తికవారు : సూర్యారాధన చేయండి, ఆదివారం మాంసాహారం మానండి.

రోహిణి వారు : తల్లితో సామరస్యంగా ఉండాలి.

మృగశిరవారు : కందులు మంగళవారం దానం చేయండి, క్యారెట్ ఆవుకు తినిపించండి.

## మిథునరాశి ఫలము

కా, కీ (మృగశిర 3, 4 పా.)
కూ, ఘ, జ్ఞ, ఛా (ఆరుద్ర 4 పా.)
కే, కో, హా (పునర్వసు 1,2,3 పా.)
ఆదాయం : 14
వ్యయం :2
రాజపూజ్యం : 4
అవమానం : 3

ఈ సంవత్సరము గురువు 12న మే 14 నుండి జన్మసంచారము, శని 9వస్థానములో మరియు 10వ స్థానములో, రాహువు 10వ ఇంట, కేతువు 4వ ఇంట, జులై 21 నుండి రాహువు 9వ స్థానము, కేతువు 3వ స్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : శుభకార్యములకు ఖర్చులు, స్థానచలనము తరచు ప్రయాణములు ఆర్థిక ఇబ్బందులు, జన్మసంచారమువలన చేయు వృత్తులందు చిక్కులు, గౌరవము తగ్గుట ఆపదలు కలుగును.

శని ఫలం: వివిధరూప కష్టములు, ప్రయత్న కార్యములు చెడుట, అనారోగ్యము పాపకార్యములు చేయుటయందాసక్తి సమస్త విషయములందు వ్యతిరేకతలు కలుగును.

రాహువు ఫలం : భోజన సౌఖ్యము ఆనందము కష్టములు తొలగును. కార్యవిఘ్నములు కలుగును.

కేతువు ఫలం : అపకీర్తి మనస్థాపము, అస్థిరబుద్ధి స్త్రీ మూలక కలహములు ప్రయాణములు చేస్తుంటారు.

వ్యవసాయదారులకు : మిశ్రమఫలితములు పొందుతారు. ఆశించినంత ఆదాయము లభించదు. శ్రమకొద్ది ఫలితములందును.

ఉద్యోగస్తులు : ఆకస్మిక బదిలీలుండవచ్చును. గృహములో మార్పులు జరిగే అవకాశమున్నది.

వ్యాపారస్తులు : జాయింటు వ్యాపారాలు తగవు, సరకులు నిలువ చేసుకొను వారికి పట్టిందల్లా బంగారమే.

రాజకీయాలు : కనీస పదవులు వచ్చే అవకాశములున్నవి. ధనము మంచినీళ్లవలె ఖర్చుపెడతారు. మీతో తిరిగే వారితో జాగ్రత్తగా ఉండవలెను.

విద్యార్థులు : సామాన్య ఫలితాలు, శ్రమకు తగిన ఫలితములురావు, చెడుసావాసాల వలన నష్టపోతారు.

సూచన : మృగశిర : అంగారక స్తోత్రాన్ని రోజూ 7సార్లు పఠించండి.

ఆర్ద్ర : నిమ్మకాయ దీపం శుక్రవారం అమ్మవారి గుడిలో పెట్టండి.

పునర్వసు : దత్తాత్రేయ స్తోత్రం చదవండి. గురువార నియమాలు పాటించండి.

## కర్కాటకరాశి ఫలము

హి (పునర్వసు 4 పా.)
హూ, హే, హెూ, డా (పుష్యమి 4 పా.)
డి డు డే డో ఆశ్లేష ( 1,2,3,4 )
ఆదాయం : 8
వ్యయం 2
రాజపూజ్యం: 7
అవమానం : 6

ఈ సంవత్సరము గురువు 11వ స్థానము మే 14 నుండి 12వ స్థాన సంచారములో, శని 8వ స్థానములో మరియు 9వ స్థాన సంచారము, రాహువు 9వ ఇంట, కేతువు 3వ స్థానము జులై 21 నుండి రాహువు 8వ స్థానము కేతువు రెండింట సంచారఫలితములుండును.

గురు ఫలం : సర్వకార్యములందు విజయము, సుఖజీవితం, మంత్రసిద్ధి, శత్రునాశనము కలుగును. మే 14 నుండి ద్వితీయార్ధములో స్థానచలనము తరచు ప్రయాణముల వలన ధననష్టము శు భకార్యాలకు ఖర్చు చేస్తారు.

శని ఫలం : ప్రజలచే విరోధములు, ఆకస్మిక అపాయములు, వివిధరూపముల కష్టములు, వృత్తి యందు భంగము కలుగుట, అనారోగ్యము, విచారమైన మనస్సు, పాపకార్యములు చేయుట యందాసక్తి కలుగుచుండును.

రాహువు ఫలం : కార్యవిఘ్నములు ధనము నిలువ ఉండకపోవుట, క్రూరజంతువులవలన భయము తరచుగా ప్రయాణములు ప్రభుత్వము నుండి ఇబ్బందులు, ప్రయత్న కార్యములు నెరవేరకుండుట మొదలగు అశుభఫలితములు జరుగును.

కేతువు ఫలం : వివిధ రూపాలలో ధనలాభమును కీర్తి ప్రజలలో పలుకుబడి పెరుగును. శుభఫలితములు కలుగును. సహెూదరులతో కలహములు మనస్తాపము ప్రాప్తించును.

వ్యవసాయదారులకు : రెండు పంటలు విశేషముగా పండును. మంచి ఆదాయము కలుగుట వలన గతములో చేసిన అప్పులు తీర్చగలరు.

ఉద్యోగస్తులు : శ్రమకు తగిన ఫలితములు పొందగలరు. ప్రమోషన్తో కూడిన బదిలీలు జరుగుతాయి. స్థిరత్వము కలుగును.

వ్యాపారస్తులు : హెూల్సేల్, రిటైల్ కూడా అనుకూలించును. ఏ వ్యాపారము చేసినా లాభములు వచ్చును.

రాజకీయాలు : ప్రజలలో మంచి గుర్తింపు పొందుతారు. ఎన్నికలలో విజయము సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితాలు వచ్చును.

విద్యార్థులు : చదువుపై శ్రద్ధతగ్గును. కావున శ్రద్ధ పెంచుకొని విశేష కృషి చేయవలెను.

సూచన : పునర్వసు వారు: గురు స్తోత్రములు పఠించాలి.

పుష్యమి వారు : అనాథలకు, వృద్ధులకు చేయూతనివ్వండి

ఆశ్రేష వారు : మేనమామను గౌరవించండి. బుధవారం గణపతిని అర్చించండి.

## సింహరాశి ఫలము

మా మీ ము మే (మఖ 4 పా) (1,2,3,4 )
మో ట టి టూ (పుబ్బ 4 పా) (1,2,3,4 .)
టే (ఉత్తర 1 పా.)
ఆదాయం : 11
వ్యయం : 11
రాజపూజ్యం : 3
అవమానం : 6

ఈ సంవత్సరము గురువు 10వ స్థానము మే 14 నుండి 11వ స్థాన సంచారము, శని 7 మరియు 8వ స్థాన సంచారము రాహువు 8వ ఇంట కేతువు 2వ స్థానమున జులై 21 నుండి రాహువు 7వ ఇంట కేతువు జన్మస్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : సంవత్సరారంభమున వృధా ప్రయాస భయము, బంధుజనుల దూషించుట ధనధాన్య నష్టములు తర్వాత 11 స్థానసంచారము గౌరవము, కీర్తి పేరు ప్రతిష్ఠలు కలుగును. సర్వకార్యములందు సుఖముతో పాటు మంత్ర సిద్ధి కలుగును.

శని ఫలం : సంవత్సరమంతా పనులు చెడిపోవుట బంధుమిత్ర విరోధములు ఆకస్మిక ప్రమాదాలు, ప్రాణభయము వివిధ రూపముల కష్టములు వృత్తియందు చిక్కులు, మొదలగు అశుభఫలితము కలుగును.

రాహు ఫలం : తరచు ప్రయాణములు ప్రభుత్వ మూలక ఇబ్బందులు, పశునష్టాలు, ధనధాన్యనష్టములు త్రిప్పుట కార్యవిఘ్నములు కలుగును.

కేతువు ఫలం : సమాజములో పలుకుబడి పెరుగును. సర్వత్రా అనుకూలము ఉండును. కాని దేశసంచారము వలన అలిసిపోవుట అనారోగ్యము, కుటుంబ కలహములు కలుగును.

వ్యవసాయదారులకు : శ్రమ ఫలించును. గృహములో శుభకార్యములు చేస్తారు. అప్పులు తీర్చగలరు.

ఉద్యోగస్తులు : అధికారుల మన్ననలు పొందుతారు. ప్రయివేటు ఉద్యోగులు యజమానులచే గుర్తింపు పొందుతారు.

వ్యాపారస్తులు : గత సంవత్సరము కంటే బాగుంటుంది. బాగస్వాములమధ్య సఖ్యత ఉండును. స్థిరాస్తులు పెంచుకుంటారు.

రాజకీయాలు : ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారు. అనేక నూతన కార్యాలు ప్రారంభించి అనేకుల మన్ననలు పొందుతారు.

విద్యార్థులు : జ్ఞాపకశక్తి పెరిగి మంచి మార్కులు సాధిస్తారు. ఎంట్రెన్స్ పరీక్షలందు ర్యాంకులు సాధిస్తారు.

సూచన :

మఖ వారు : సంకటహర చతుర్థి వ్రతం ఆచరించండి.

పుబ్బ వారు : కొల్హాపూర్ అమ్మవారి దర్శనం చేయండి దద్దోజనం శుక్రవారం అమ్మవారి గుడిలో పంచండి.

ఉత్తర వారు : సూర్యాష్టకం ప్రతిరోజు చదవండి.



దక్షిణామూర్తి జ్యోతిష్యాలయం
బ్రహ్మశ్రీ కొండోజు సాల్వాచార్యులు
జ్యోతిష్య వాస్తు పురోహిత పంచాంగ సిద్ధాంతి
9666075431

## కన్యారాశి ఫలము

టో ప పి( ఉత్తర 2,3,4 )
పూ ష ణా ఠ ( హస్త 1,2,3,4)
పే పో (చిత్త 1,2, పా)
ఆదాయం : 14
వ్యయం :2
రాజపూజ్యం : 6
అవమానం : 6

ఈ సంవత్సరాది గురువు 9వ స్థానము మే 14 నుండి 10వ స్థాన ఫలము, శని 6వ స్థానము, 7వ స్థాన సంచార ఫలము, రాహువు 7వ ఇంట, కేతువు జన్మ స్థానము, జులై 21 నుండి రాహువు 6వ స్థానము కేతువు వ్యయ స్థాన సంచారముండును.

గురు ఫలం : ఆచారములందు శ్రద్ధ, గృహలాభం, భోజన సుఖము స్త్రీ సుఖముండును. రెండవ అర్ధభాగము, భయము ధననష్టము వృధాగా తిరుగుట జరుగును.

శని ఫలం : నూతన గృహనిర్మాణము బంధుమిత్రులరాక స్త్రీసుఖము సంతోషము, దూరదేశ ప్రయాణము, కుటుంబ చిక్కులు ఏర్పడును.

రాహు ఫలం : చేయు కృషిలో స్వల్ప లాభములు, చేతులకు కాళ్లకు వ్యాధి, శత్రువులపై విజయము భూ లాభము కలుగును.

కేతువు ఫలం : కలుగబోయే లాభాలకు అవాంతములు, నేత్రరోగము, తరచు ప్రయాణములు, కుటుంబంలో కలహములు కలుగును.

వ్యవసాయదారులకు : ఈ సంవత్సరము ఆర్థికముగా నిలద్రొక్కుకొనుట కష్టము, కొత్త అప్పులు చేస్తారు. రెండవ పంట ఫలించును.

ఉద్యోగస్తులు : అనుకూలంగా లేదు. అసంతృప్తి వి.ఆర్.ఎస్. తీసుకోవాలనే ఆలోచన వస్తుంది. సుదూరప్రాంతాలకు బదిలీలు.

వ్యాపారస్తులు : ఆశించినంత లాభాలు రావు. కాని నష్టాలు కూడా రావు. జాయింటు వ్యాపారాలకు ఇబ్బంది కలుగును.

రాజకీయాలు : గడ్డుకాలమనిపిస్తుంది. అకారణంగానిందారోపణలు ఎదుర్కొంటారు. ఏ పదవులు వచ్చే అవకాశం లేదు. జాగ్రత్తగా మెలగాలి.

విద్యార్థులు : చెడుసాహవాసాలు, ఇతర వ్యాంపకాల వలన మార్కులు తగ్గును. కాని కోరుకొన్న చోట్ల సీట్లు దొరుకును.

సూచన : ఉత్తర : తండ్రిని గౌరవించాలి ఆదరించాలి సూర్యనమస్కారాలు చేయాలి.

హస్త : తల్లిని బాగుగా చూసుకోవాలి, ప్రతిరోజు చందమామను చూసి నమస్కరించాలి.

చిత్త : సహెూదరులతో కలిసిమెలిసి ఉండాలి. మంగళవారం సుబ్రహ్మణ్యస్వామిని పూజించాలి.

## తులారాశి ఫలము

రా రి (చిత్త 3,4 పా)
రూ రె రో త ( స్వాతి 1,2,3,4 పా)
తీ తూ తే (విశాఖ 1,2,3 పా)
ఆదాయం : 11
వ్యయం :5
రాజపూజ్యం : 2
అవమానం : 2

ఈ సంవత్సరము గురువు 8వ స్థానము మే 14 నుండి 9వ స్థాన సంచారము శని 5 మరియు 6వ స్థాన సంచారము రాహువు 6వ స్థానము కేతువు 12వ స్థానమున జులై 21 నుండి రాహువు 5వ స్థానము కేతువు 11వ స్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : దొంగలవలన అగ్ని మూలమున భయము కలుగవచ్చును. అధైర్యము పెరుగును. హద్దులు మీరి ప్రవర్తిస్తారు. రెండవ అర్ధభాగము ధనలాభము, భోజన సుఖము స్త్రీ సుఖము పొందుతారు.

శని ఫలం : సంవత్సరాంభంలో చేస్తున్న పనులు నెరవేరవు, దాయాదులతో గొడవలు, నీచ స్త్రీల పరిచయము కష్టములుండును. రెండవ అర్ధభాగంలో నూతన గృహ నిర్మాణము, బంధుమిత్రుల సమాగమము, స్త్రీ సుఖము సంతోషముండును.

రాహు ఫలం : శత్రువులు వెనుకడుగు, సూక్ష్మ బుద్ధి పరాక్రమములు చూపెడతారు. తర్వాత సంతానంతో విరోధము, అకాల భోజనముంటుంది.

కేతువు ఫలం : వచ్చు లాభములకు ఆటంకములు కళ్లజబ్బులు రావచ్చు తరచు ప్రయాణాలు చేస్తారు. పశులాభము నూతన వస్త్ర ప్రాప్తి సుగంధ లాభములు కలవు.

వ్యవసాయదారులకు : మొదటి పంట కంటె రెండవపంట ఫలించును. అప్పులు చేయవలసి వచ్చును. కోళ్ల ఫారం వాళ్లు బాగుపడతారు.

ఉద్యోగస్తులు : అధికారుల అండదండలున్నా ప్రమోషన్లు రావు. చేతిదాకా వచ్చి జారిపోతాయి. శ్రమకు తగ్గ ఫలితం ఉండదు. నిరుత్సాహం తప్పదు.

వ్యాపారస్తులు : ఆశించినంత ఆదాయంరాదు. సరుకులు నిల్వ చేసినవారు నష్టపోతారు. రియల్ ఎస్టేట్వారు పర్వాలేదు.

రాజకీయాలు : రాణింపు ఉంటుంది. అవసరానికి సమయానికనుకూలంగా వ్యవహరించి ప్రజలలో గుర్తింపు పొందుతారు. పార్టీ పరంగా గుర్తింపు పొందుతారు.

విద్యార్థులు : చదువుపై శ్రద్ధ చూపెడతారు. కాని స్నేహితులచే కాలక్షేపం చేస్తారు. కోరినచోట సీట్లు పొందలేరు.

సూచన :

చిత్త వారు మంగళవార నియమాలు పాటించండి.

స్వాతి వారు : దుర్గాస్తోత్రం పారాయణ చేయండి.విశాఖ వారు : దత్తాత్రేయ కవచం చదవండి.

## వృశ్చికరాశి ఫలము

తో (విశాఖ 4 పా.)
నా ని ను నే(అనురాధ 1 2.3,4 పా)
నో యా యి యు ( జేష్ఠ 1,2,3,4.పా)
ఆదాయం : 2
వ్యయం : 14
రాజపూజ్యం: 5
అవమానం : 2

ఈ సంవత్సరము గురువు 7వ స్థానము మే 14 నుండి 8వ స్థాన సంచారము శని 4వ మరియు 5వ స్థానము నందుండగా రాహువు 5, కేతువు 11వ స్థాన సంచారము జులై 21 నుండి రాహువు 4 కేతువు 10వ స్థానములో ఉండగా ఫలితాలు.

గురు ఫలం : ఆరోగ్యము తేజము, బలము అన్ని వ్యవహారాలలో జయము, అభీష్ట కార్యసిద్ధి, 8వ స్థాన సంచారము, దొంగలు, అగ్నివలన, ప్రభుత్వము వలన భయము అధైర్యము, కఠిన సంభాషణలు హద్దు మీరడం ఉంటుంది.

శని ఫలం : శరీర అనారోగ్యము, స్థానచలనము, ప్రయత్న కార్యములు నెరవేరవు. దాయాదుల గొడవలు నీచస్త్రీల పరిచయము వలన కష్టాలు.

రాహు ఫలం : సంతాన విరోధము, ప్రభుత్వ సన్మానాలు, అకాల భోజనం, అస్థిరబుద్ధి, స్త్రీ మూలక కలహాలు, తరచు ప్రయాణములు కలుగును.

కేతువు ఫలం : నూతన వస్త్రప్రాప్తి, వస్తుప్రాప్తి, సుగంధ లాభము, మనస్సు సంతోషము ఎల్లప్పుడు ఆనందం శరీర బలముండును. కష్టములు తొలగును.

వ్యవసాయదారులకు : పంట దిగుబడి బాగుండును. ఆదాయం బాగుగా ఉండి అప్పులు తీరుస్తారు. శుభకార్యాలు చేస్తారు.

ఉద్యోగస్తులు : అన్ని విధాల బాగుంది. ప్రమోషన్లు వస్తాయి. వాహనాలుకొంటారు. గృహనిర్మాణం చేస్తారు.

వ్యాపారులు : ఆశించిన మేర లాభాలు సంపాదిస్తారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. జాయింటు వ్యాపారాలు అనుకూలిస్తాయి.

రాజకీయాలు : మహెూన్నత కాలం ప్రజల ఆదరణ పేరు ప్రఖ్యాతలు ఏదోఒక నామినేటెడ్ పదవి పొందగలరు.

విద్యార్థులు : చదువు కాకుండా యితర వ్యాపకాలు పెరిగి బొటాబోటి మార్కులతో ఉత్తీర్ణులౌతారు.

సూచన :

విశాఖ వారు దత్తాత్రేయ కవచం చదవండి.

అనురాధ వారు : పిప్పలాద శని స్తోత్రం చదవండి.

జ్యేష్ఠ వారు : విష్ణు సహస్ర నామాలు కనీసం బుధవారం పారాయణ చేయండి.

## ధనస్సురాశి ఫలము

యే యో బా భి( ములా 1,2,3,4 పా)
బు ద బా డా(పూర్వషాడా 1,2,3,4 పా.)
బే (ఉత్తరాషాఢ 1 పా.)
ఆదాయం : 5
వ్యయం :5
రాజపూజ్యం : 1
అవమానం : 5

ఈ సంవత్సరము గురువు 6వ స్థానము మే 14 నుండి 7వ స్థానసంచారము శని 3 మరియు 4వ స్థానమున ఉండుట, రాహువు 4వ స్థానము, కేతువు 10వ స్థానము జులై 21 నుండి రాహువు 3వ స్థానము కేతువు 9వ స్థాన సంచార ఫలితము.

గురు ఫలం : దారా పుత్రులతో విరోధము, స్వజనులతో సరిపడకుండుట, దొంగలు, అగ్ని, ప్రభుత్వము వలన ఇబ్బంది, రెండవ అర్థభాగము, ఆరోగ్యము, రాజకీయములు కలిసి వచ్చుట, కోరుకొన్న పనులు సభావుగా సాగును.

శని ఫలం : స్త్రీ సుఖము సంతోషము బుద్ధి బలము కలిసి ప్రయత్నకార్యములు ఫలించును. స్వగ్రామంలో సుఖంగా ఉంటారు. ద్వితీయార్ధము శరీర అనారోగ్యము, మనస్తాపము ఊహించని ఇబ్బందులు, సుఖములేకపోవుట ఉండును.

రాహు ఫలం : స్త్రీ మూలక కలహములు, అస్థిర బుద్ధి, అపకీర్తి, సోదరులతో కలహములు, కష్టములతో సహవాసము చేయవలసి వచ్చును.

కేతు ఫలం : ఎల్లప్పుడు ఆనందము, భోజన సుఖము, కష్టములు తొలగును. కాని కార్యవిఘ్నములు కలుగును. ధనధాన్య నష్టములు ప్రాప్తించును.

వ్యవసాయదారులకు : రెండవపంట అనుకూలించును. ఆదాయ వ్యయములు సమానముగా ఉండును.?

ఉద్యోగస్తులు : దూరప్రాంతాలకు బదిలీలు జరుగును. కుటుంబంలో సుఖముండును. నూతన వాహనాలు కొంటారు.

వ్యాపారస్తులు : అన్ని రకాల వ్యాపారులకు ఆశించినంత ఆదాయముండదు. ఆస్తులు అమ్మవలసి వస్తుంది.

రాజకీయాలు : ప్రజలలో విశ్వాసము పెంచుకొంటారు. ఏదో ఒక పదవి పొందుతారు. ఎన్నికలలో బోటాబోటి విజయము పొందుతారు.

విద్యార్థులు : అనుకూల సమయం. జ్ఞాపకశక్తి పెరిగి మంచి మార్కులు సాధిస్తారు. చదువుపై శ్రద్ధ పెరుగును.

సూచన : మూల వారు గణపతి ఆరాధన చేయవలయును.

పూర్వాషాఢ వారు : శుక్రవారం నాడు రాహుకాలంలో మేడిచెట్టు 20 సార్లు ప్రదక్షిణ చేయాలి.

ఉత్తరాషాఢ వారు : సూర్య నమస్కారములు చేయవలయును.

## మకరరాశి ఫలము

బో,జా,జీ (ఉత్తరాషాఢ 2,3,4 పా.)
జు జే జో ఖ(శ్రావణం 1,2,3,4.పా)
గా గి( ధనిష్ఠ 1,2 పా)
ఆదాయం : 8
వ్యయం : 14
రాజపూజ్యం : 4
అవమానం : 5

ఈ సంవత్సరము గురువు 5వ స్థానము మే 14 నుండి 6వస్థాన సంచారము శని 2 మరియు 3వ స్థాన సంచార ఫలితము రాహువు 3, కేతువు 9వ స్థానము జులై 21 నుండి రాహువు 2, కేతువు 8వ స్థాన సంచార ఫలితములుండును.

గురు ఫలం : చేయు వృత్తులయందు ఆశించిన ధనము అభివృద్ధి కుటుంబ సుఖము కలుగును. ద్వితీయార్ధములో భార్యా, సంతానముతో కలహములు, దొంగలు అగ్ని ప్రమాదాల వలన భయము కలుగును. ప్రభుత్వంతో భయముండును. శని ఫలం : ఎల్లప్పుడూ ఏదో విచారము, వృధా కలహములు, ప్రయత్నకార్యములు సాగవు, పాప కార్యములు చేయుటలో ఆసక్తి కలుగును. తర్వాత అర్ధభాగము స్త్రీ సుఖము, సంతోషము, బుద్ధి బలము పెరిగి ఇష్టకార్యములన్ని సిద్ధించును. ఆరోగ్యము బాగుంటుంది.

రాహు ఫలం : ప్రారంభములో అపకీర్తి సహెూదరులతో కలహములు, మనస్తాపము అశుభఫలితములు ద్వితీయార్ధంలో ధనలాభం, శరీర బలము ప్రజలలో పలుకుబడి పెరిగి సర్వత్రా అనుకూలమగును.

కేతు ఫలం : సంవత్సరాంభములో నష్టములు కార్య విలంబము, విఘ్నములు కలుగును. ద్వితీయార్ధంలో క్రూర జంతువులతో భయము, తరచు ప్రయాణములు ప్రయత్నకార్యములు చెడుటచే మనో విచారములుండును.

వ్యవసాయదారులకు : అనుకూలంగా ఉంది. మంచి దిగుబడి ఆదాయము బాగుంటుంది.

ఉద్యోగస్తులు : శ్రమకు తగ్గిన ఫలితముండును. మంచినీళ్లవలె డబ్బు ఖర్చగును. దూర బదిలీలతో ఇంటికి దూరంగా ఉండవలసివచ్చును.

వ్యాపారస్తులు : అన్ని రకాల వ్యాపారులు బాగుపడదురు. ఆదాయం బాగుంటుంది. కాని ప్రభుత్వ దాడులు ఉండవచ్చు. సరుకులు నిలువ చేయువారికి మంచి లాభాలు.

రాజకీయాలు : మహెూన్నతంగా ఉంటారు. సేవా కార్యక్రమాల వలన మంచి పేరు సంపాదిస్తారు ప్రభుత్వంలో పదవి రావచ్చు.

విద్యార్థులు : జ్ఞాపకశక్తి పెరిగి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారు. కోరుకొన్న కాలేజీలలో సీట్లు సంపాదిస్తారు.

సూచన : ఉత్తరాషాఢ వారు సూర్యుని ఆరాధన చేయుట మంచిది. శ్రవణం వారు : రోజూ చందమామను చూసి నమస్కరించాలి. సోమవారం బియ్యం దానం చేయండి.

ధనిష్ట వారు : సుబ్రహ్మణ్యస్వామి ఆరాధించండి.

## కుంభరాశి ఫలము

గూ,గే (ధనిష్ట 3,4 పా.)
గో,సా,సీ,సూ(శతభిష1,2,3,4పా.)
సే,సో,దా (పూర్వాభాద్ర 1,2,3పా.)
ఆదాయం : 8
వ్యయం : 14
రాజపూజ్యం: 7
అవమానం : 1

ఈ సంవత్సరము గురువు 4వ స్థానము మే 14 నుండి 5వ స్థానసంచారము. శని జన్మ మరియు 2వ స్థాన సంచారం రాహు 2 కేతువు 8వ స్థాన సంచారము జులై 21 నుండి రాహువు జన్మ సంచారము కేతువు 7వ స్థాన ఫలితములు.

గురు ఫలం : ప్రారంభంలో స్థిరత్వము లేకపోవుట అపకీర్తి, ధనవ్యయము, స్థానచలనము రెండవ అర్ధభాగంలో ధనలాభము, చేయువృత్తులందు అభివృద్ధి, కుటుంబ సుఖము కలుగును.

శని ఫలం : అపకీర్తి, మనోవిచారము, భయము, రోగము, బంధుమిత్ర విరోధము, దుఃఖము సంభవించును. వృధా కలహములు, ప్రయత్న కార్యములన్నియు చెడును. పాపకార్యములుచేయుటలో ఆసక్తి, జనవిరోధముండును.

రాహు ఫలం : ప్రారంభంలో ధనలాభము, ప్రజలలో మాట పలుకు ఒడితనము సర్వత్రా అనుకూలముగా ఉండును. కుటుంబ కలహములు, రోగము సదా నానావిధ కష్టములు ప్రాప్తించుట కలుగుసు.

కేతు ఫలం : తరచు ప్రయాణములు, ప్రభుత్వంతో ఇబ్బందులు, ప్రయత్న కార్యములు చెడుట, కృషిలో స్వల్ప ధనము రాబడి వ్యాధుల బారిన పడుట జరుగును.

వ్యవసాయదారులకు: రెండవపంట మాత్రము అనుకూలముగా ఉండును. అప్పులు తీర్చుకుంటారు.

ఉద్యోగస్తులు : అలసట శ్రమకు గుర్తింపురాదు, మనస్సు స్థిమితం ఉండదు. దూరప్రాంతాలకు బదిలీలు సెప్టెంబర్ తర్వాత అనుకూలముండును.

వ్యాపారస్తులు : బాగుగా ఉండును. ఆదాయము ఆశించినంత మేర కలుగును. సరకులు నిలువ చేసుకున్న వారికి రెట్టింపు లాభములు కలుగును.

రాజకీయాలు : ప్రజలలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. ఎన్నికలలో విజయం సాధిస్తారు. ప్రతి విషయంలో పైచేయి ఉంటుంది.

విద్యార్థులు: చదువుపై శ్రద్ధ పెరుగుతుంది. కాని కొన్ని సబ్జక్టులు మిగిలిపోవును. కోరుకొన్న సీటు కోరుకొన్న కాలేజీలో పొందలేరు.

సూచన : ధనిష్ట వారు : సుబ్రహ్మణ్యస్వామి అర్చన చేయండి.

శతభిష వారు : శుక్రవారం రాహుకాలంలో అమ్మవారి స్తోత్రము చేయండి.

పూర్వాభాద్ర : గురువుల సేవ చేయండి.



## మీనరాశి ఫలము

దీ (పూర్వాభాద్ర 4 పా.)
దు,శం,ఝూ, థా(ఉత్తరాభాద్ర 1,2,3,4 పా.)
దే దో చ చి (రేవతి 1,2,3,4 పా)
ఆదాయం : 5
వ్యయం :5
రాజపూజ్యం : 3
అవమానం : 1

ఈ సంవత్సరము గురువు 3వ స్థానము మే 14 నుండి 4వ స్థాన సంచారము, శని 12వ స్థానము మరియు జన్మ శని సంచారముండును. రాహువు జన్మ కేతువు 7 సంచారము జులై 21 నుండి రాహువు 12 కేతువు 6వ స్థాన సంచార ఫలితములు.

గురు ఫలం : ప్రారంభంలో బంధువిరోధములు మనో విచారము ధరిద్రము, శరీరపీడ, ఉద్యోగ భంగము కలహములు జరుగును. ద్వితీయార్ధంలో స్థిరత్వముండదు. అపకీర్తి స్థానచలనము జరుగును.

శని ఫలం : సేవకావృత్తితో జీవనము, సుఖముండదు. నిత్యము కలహములు, అనారోగ్యము భయము బంధుమిత్ర విరోధము దుఃఖము కలుగును.

రాహు ఫలం: రాబోవు ధనలాభమునకు ఆటంకములు నేత్రములకు రోగములు తరచు ప్రయాణములు, కుటుంబములో కలహములు ప్రాప్తించును. సహనము అన్నిటి నుండి కాపాడును.

కేతువు ఫలం : కష్టమెక్కువ ఫలితము తక్కువ కాళ్లకు వేళ్లకు వ్యాధి వృధాగా తిరుగుట, సూక్ష్మ బుద్ధితో సమస్యలను పరిష్కరించుకొంటారు. సర్వ విషయములందు శుభఫలితాలుండును.

వ్యవసాయదారులకు : మొదటి పంట బాగా పండును. రెండవ పంట అంత బాగుండదు. అయినా సాఫీగా సాగిపోవును.

ఉద్యోగస్తులు : ఆగష్టు వరకు అనుకూలము ప్రమోషనులు పొందుతారు. అధికారుల అనుగ్రహముంది. అపనిందలు శిక్షలపాలవవచ్చును.

వ్యాపారస్తులు : అన్ని రకాల వ్యాపారులకు మంచి కాలమే ఆగష్టు తర్వాత అనేక ఇబ్బందులు పడుతారు. సరుకులు నిలువ చేసిన వారికి అధిక లాభాలు పొందుతారు.

రాజకీయాలు : ఆగష్టువరకంతా బాగుగా లేదు. అంతావ్యతిరేకమే, తదుపరి పరిస్థితులు చక్కబడి అనుకూలించును. నామినేటెడ్ పదవులు ఇతరులకు పోవును.

విద్యార్థులు : చాలా బాగుంది మంచి ర్యాంకులు పొందుతారు. విదేశములకు చదువుకు వెళతారు.

సూచన :

పూర్వాభాద్ర వారు : దక్షిణామూర్తి స్తోత్రము చేయండి.

ఉత్తరాభాద్ర వారు : శనిస్తోత్రము పఠించండి. వృద్ధులకు సహకరించండి.

రేవతి వారు : విష్ణు సహస్రనామాలలో రేవతి స్తోత్రము పఠించండి.

# కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం





**కోదాడ రూరల్ న్యూస్ న్యూస్ గుడిబండ, మార్చి 29 ( క్రైమ్ మిర్రర్ :** తేదీ. 29 -03-2025 న సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో కోదాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి నివాసము నందు కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం కోదాడ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా మండలం పరిధిలో ఉన్న వివిధ గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలిసి మాట్లాడుతూ, ఈ ప్రపంచంలో ఏ దేశంలో గాని, ఏ రాష్ట్రంలో గాని అమలు చేయని మహత్తరమైన ఒక సంక్షేమ పథకం. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సన్న బియ్యం చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే కార్యక్రమం మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో మన కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యంగ్ డైనమిక్ లీడర్ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మన ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం మన నియోజకవర్గాల అభివృద్ధి కొరకు శ్రమిస్తూ ఈ దేశంలోనే కాదు ఈ రాష్ట్రంలో ఈ రెండు నియోజకవర్గాలను ఆదర్శ నియోజకవర్గాలుగా అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని మంచి ఆలోచనతో ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార, పౌరసరఫరాల శాఖల మంత్రివర్యులు శ్రీ నలమాధ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు మన కోదాడ నియోజక వర్గం శాసన సభ్యురాలు అయిన అమ్మ, మన అమ్మ, నిరంతరం ప్రజల మధ్యలో ఉండి, ప్రజల యొక్క ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా, అన్ని విధాలుగా ఈ నియోజకవర్గ యొక్క ప్రజల కష్ట సుఖాలను నిత్యం తెలుసుకుంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ నిరంతరం మన కోదాడ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్న మన తల్లి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి వారు ఆధ్వర్యంలో తేదీ 30-03-2025 న హుజూర్నగర్ పరిధిలో గల శ్రీ రామస్వామి గుట్ట సమీపంలో రాజీవ్ ప్రాంగణం ఆవరణలో ఈ సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని చాలా ఉత్సాహంగా, విజయవంతంగా, ప్రారంభోత్సవం చేయాలని వారు నిర్ణయించినారు. ఈ కార్యక్రమానికి మన నియోజకవర్గ పరిధిలో ఉన్న కోదాడ మండలం అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, రాజకీయ ప్రముఖులు, ప్రతి ఒక్కరూ సకాలంలోఈ సభ ప్రాంగణముకు చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరు పేరునా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోగల గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నల్లజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, అమర్నాయిని వెంకటేశ్వరరావు, మందడపు శేషు, సుభాష్ రెడ్డి, అంబేద్కర్, సీతారాం రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం: సైదేశ్వర రావు.

**కోదాడ మార్చి 29 ( క్రైమ్ మిర్రర్):** ప్రజా దీవేన, కోదాడ: తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని తెదేపా మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు అన్నారు. శనివారం తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు పార్టీలో పెద్దపీట వేశారని తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయని పేద ప్రజల దేవుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి భయ్యా నారాయణ, కోడె వాసు, కమతం కోటేశ్వరరావు, గుండ్లపల్లి సురేష్, దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, కొల్లు



సత్యనారాయణ, గుండు నాగేశ్వరరావు చాపల శ్రీనివాసరావు, పిట్టల శోభన్ బాబు, కొల్లు నరసయ్య, గుండు నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దిర్సంపల్లి గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలి

### పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలోని సమస్యల పైన సిపిఎం నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ కు వినతి పత్రం శనివారం అందజేశారు. గ్రామంలో మంచినీటి సౌకర్యంను మెరుగుపరచాలని ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్ లేని వారికి వెంటనే మంజూరు చేయాలని ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారికి అందజేయాలని సూచించారు.ప్రస్తుతం గ్రామంలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు పనిచేయడం లేదు కావున తిరిగి వాటిని పునరుద్ధరించాలని తలారి హనుమంతు ఇంటి దగ్గరలో సింగిల్ పేస్ మోటార్ రిపేర్ చేయించాలని,కుడి చెరువు కట్ట మైసమ్మ దగ్గరలో సింగిల్ ఫేస్ బుడ్డి షాక్ సర్క్యూట్ ఉన్నందున అక్కడ గ్రామ పంచాయతీ మోటర్ కాలిపోవడం జరిగిందన అట్టి బుడ్డి ద్వారా కనెక్షన్ ఉన్నటువంటి కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారు కావున సురక్షిత ప్రాంతంలో బుడ్డిని ఏర్పాటు చేయాలని రేషన్ కార్డులలో కొత్త పేర్లు చేర్చుడానికి దరఖాస్తు తీసుకోవడం జరిగింది. అట్టి రేషన్ కార్డులు అడిషన్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి గ్రామపంచాయతీలో గల చెట్లు విద్యుత్ తీగల కు తగులుచున్నాయి ప్రస్తుతం వర్షాలు సమీపిస్తున్న సందర్భంగా వర్షాలకు కరెంటు కు అంతరాయము కలుగకుండా చెట్లు కొమ్మలను తొలగించాలని సిపిఎం మండల నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి సిహెచ్ సత్తయ్య చెన్నారెడ్డి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం ఐదు గంటలకు అగ్నిగుండం కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేకమైన పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానించారు. ఈ నూతన సంవత్సరములో పరిగి నియోజకవర్గ ప్రజలందరిపై స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలుసని భీమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గోర్ బోలి' భాష పై అసెంబ్లీలో తీర్మానం హర్షదాయకం - ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: గోర్ బోలి' (లంబాడి) భాషపై అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయమని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పి రామ్మోహన్ రెడ్డి అన్నారు.గోర్ బోలి భాషాను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని శాసనసభలో తీర్మానం చేసిన నేపథ్యంలో పరిగి నియోజకవర్గ గిరిజన నాయకులు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాం నాయక్ నరసింహ నాయక్ రవి నాయక్ విఠల్ పరిగి బ్లాక్ టు అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లార్డ్స్ హై స్కూల్ లో జ్ఞానోత్సవ వేడుకలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) లార్డ్స్ హై స్కూల్ జిల్లెలగూడలో జ్ఞానోత్సవ 2025 పేరుతో నిర్వహించిన కార్యక్రమం చాలా అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ విశ్వా వసునామ సంవత్సరం ఉగాది పండుగ విశిష్టతను మరియు మహమ్మదీయుల రంజాన్ మాసం యొక్క పవిత్రతను తెలుపుతూ లార్డ్స్ పాఠశాలలో పండుగ భరితమైన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలు వేసిన ఉగాది మరియు రంజాన్ పండుగల సాంప్రదాయాలకు సంబంధించిన నాటకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# టిడిపి జెండా ఆవిష్కరణ



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వేలిమినేడు గ్రామంలో తెలుగుదేశం ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన టిడిపి శ్రేణులు ఈ కార్యక్రమంలో లోడే సైదులు గౌడ్, చిరంజీవి, పబ్బు గోపాల్, విష్ణు, నిఖిల్, అంజయ్య, శివ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేద ప్రజలకు వరం

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

**వివిధ అనారోగ్య కారణాల రీత్యా వివిధ హాస్పిటల్లో చికిత్స పొందిన 41 మందికి 13 లక్షల 66 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.**



క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో్ధ సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని, పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాల రీత్యా వివిధ హాస్పిటల్లో చికిత్స పొందిన 41 మందికి 13 లక్షల 66 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సంవత్సరానికి దాదాపు 1000 కోట్లకు పైన రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తుందన్నారు.సీఎంఆర్ఎఫ్ విడుదల చేసినందుకు ఆయన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వీధి కుక్కల బెడదను తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర




గండిపేట్(క్రైం మిర్రర్): కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు వన్ డే వన్ థీమ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర ఉదయం బ్లూ క్రాస్ హైదరాబాద్ అనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్‌ను సందర్శించారు. కార్పొరేషన్ పరిధిలోని వీధి కుక్కల బెడదను తగ్గించడానికి ఏబీసీ, ఆంటి రేబిస్ వాక్సినేషన్(ఏఆర్‌వీ) ప్రక్రియను కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లూ క్రాస్ ఇంచార్జ్ కుమారి, శానిటరీ జవాన్లు శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా టిడిపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో మార్పులు-

## టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్-

కోదాడ, మార్చి 29 (క్రైమ్ మిర్రర్): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని, పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.కోదాడ పార్టీ కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా బయల్దేరి, మునిసిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మరియు ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా థియేటర్, హుజుర్‌నగర్ రోడ్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ కొనసాగింది.అనంతరం కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పనిచేసిన వారిని సన్మానించారు. తదనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ, పేదలకు రూ.2 కిలో బియ్యం అందించడం, మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం, జనతా వస్త్రాలు, పక్కా భవనాలు అందించడం వంటి కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీ పేదల మనసుల్లో స్థానం సంపాదించిందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం కల్పించడం వంటి అద్భుతమైన సంస్కరణలు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు.

తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేటి పాలకులు కూడా అమలు చేస్తున్నారంటే, తెలుగుదేశం ప్రవేశపెట్టిన విధానాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేలా ఉండేలా రూపొందించబడ్డాయని అన్నారు. తెలుగువారి



ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకులు ఎన్టీఆర్, చంద్రబాబు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు జానపనేని కృష్ణా రావు, మొతే మండల మాజీ అధ్యక్షులు దోసపాటి రాములు, గుడిపూడి వెంకటరమణ, వేమూరి సురేష్, అమరావరపు శ్రీమన్నారాయణ, గద్దె వెంకటేశ్వర్ రావు, గోపిదేశి వివేకానంద, డా. పూర్ణ శంకర్, చల్ల గురవయ్య, గౌని శ్రీనివాసగౌడ్, వసంతకుమార్, వేమూరి నరసింహారావు, భగత్, తాళ్లపాక బాబు, నాగరాజు, పుల్లారావు, మరీదు ఉపేందర్, భాస్కర్, సైదులు, కొవ్వూరి ఓబయ్య, ఉపేందర్, శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను వసూలును ముమ్మరం చేశాం

### రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్

గండిపేట్(క్రైం మిర్రర్): ఆస్తిపన్ను వసూలు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపడుతూ టార్గెట్‌ను రీచ్ అవుతున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. డాకెట్ నెంబర్ 603 గల ఆస్తిపన్ను ఉన్న 60.51 లక్షలను శనివారం చెల్లించారు. ఈ సందర్భంగా ఉపకమీషనర్ వారి చెక్కును స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ టార్గెట్‌ను పూర్తి చేయడానికి దగ్గరలో ఉన్నామన్నారు. ప్రజల తమ ఆస్తిపన్నును ఈ నెల 31వ తేదీలోపు చెల్లించుకోవాలన్నారు. ఆదివారం సైతం కార్యాలయంలో పన్నును స్వీకరిస్తారన్నారు. ప్రజలంతా సహకరించాలని కోరారు.

# పల్లె రవి కుమార్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పల్లా, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం



క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో : ఇటీవల కాలికి గాయమై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రవికుమార్ ను శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో సీపీఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, నెల్లికంటి సత్యం లు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పల్లె రవికుమార్ వీలైనంత త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో ఉండాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎమ్మెల్సీ గా ఎన్నికై తమ నివాసానికి వచ్చిన నెల్లికంటి సత్యం ను చండూరు మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పల్లె కళ్యాణి రవికుమార్ దంపతులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘాల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ చెర్కు లింగం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రావుల వెంకటేష్ గౌడ్, లవకుమార్, ఈదులకంటి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ.153.90 కోట్లు




గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్యాలయంలో ఆర్థిక సంవత్సరం 2025%-%26 అంచనా బడ్జెట్‌పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రత్యేక అధికారి పి.శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆర్థిక సంవత్సరం 2025%-%26 అంచనా బడ్జెట్‌ను రూ.153.90 కోట్లుగా ప్రత్యేక అధికారి ఆమోదించారు. నెలసరి జీతాలు రూ.8.21 కోట్లు, పారిశుధ్య నిర్వహణ రూ.15.76 కోట్లు, విద్యుత్ బిల్లులు రూ.3.88 కోట్లు, హరిత నిధి రూ.6.36 కోట్లు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.23.57 కోట్లు, సాధారణ పరిపాలన విభాగంలో వివిధ ఖర్చులు రూ.3.56 కోట్లు, టౌన్‌ప్లానింగ్ విభాగంలో వివిధ ఖర్చులు రూ.0.41 కోట్లు, 1/3 వంతు నిధులు మిగులు వ్యయం రూ.4.35 కోట్లు, ప్రజా సౌకర్యాల ఖర్చులు రూ.6.83 కోట్లు, వార్డు వారీగా వివిధ అభివృద్ధి పనుల ఖర్చులు రూ.79.55 కోట్లుగా ఆమోదించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర, వివిధ సెక్షన్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డిఈవోలు, ఆర్‌పీలు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



# మణికొండలో చలివేంద్రం ఏర్పాటు

గండిపేట్(క్రైం మిర్రర్): వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకోని చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డిలు అన్నారు. మణికొండలోని పైపులైన్ రోడ్డులో దదిలీప్ సూపర్ మార్కెట్ వద్ద ఏవివోపీఏ పుప్పాలగూడ శాఖ అధ్యక్షులు దారం వేణుమాధవ్ ఆధ్వర్యంలో చిలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎపన్పుడూ సమాజానికి సేవ చేయడంలో ముందు ఉంటారన్నారు. మానవ సేవే మాధవ సేవ భావిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తుంటారన్నారు. మణికొండలో ఆర్యవైశ్య కుటుంబాల కోసం 500 గజాల ప్రభుత్వం తరపున భూమి ఇప్పిస్తే మేము అక్కడ నుంచి వాసవి మాత అమ్మవారికి పూజ చేస్తూ ప్రజలకు కావాలసిన ధర్మకార్యాలు నెరవేరుస్తూ మరి ముఖ్యంగా ఉన్నత చదువులు చదువుకోవాలనుకుంటున్న ఇంజనీర్, డాక్టర్లకు ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్యవైశ్యులు చేసేటువంటి ఏ ధర్మకార్యానికైనా మావంతుగా సహకారం అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనాముత్యాలు, ఏవీవోపీఏ రాష్ట్ర అధ్యక్షులు మళ్లీపెద్ది



శంకర్, జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ప్రభుత్వ మాజీ ఉపాధ్యాయుడు దారం మల్లయ్య, సాయిరాం, కృష్ణ, రాములు, సాయిబాబా, మణికంఠ, విక్రమ్, బాలరాజు, భానుచందర్, యుగంధర్, శ్రవంతి, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# బాల్య దశలోనే పిల్లలకు సాహిత్య ప్రేరణ కలిగించేందుకు కృషి

### నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి

గండిపేట్(క్రైం మిర్రర్): విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ శ్రీరామ్‌నగర్ నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ అధ్యక్షత వహించగా 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం పద్మాల పోటీలు, ఎక్కల పోటీలు నిర్వహించారు. పద్మాల పోటీల్లో విద్యార్థులు 20 పద్యాలు చెప్పి వాటి తాత్పర్యాన్ని వివరించారు. ఎక్కల పోటీల్లో 30 ఎక్కల వరకు చదివి, వాటిని వెనుక నుంచి కూడా శబ్దవంతంగా చెప్పారు. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, భాషా ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ బాల్య దశలోనే పిల్లలకు సాహిత్య ప్రేరణ కలిగించేందుకు క్లబ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. సాంస్కతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ మన పూర్వీకుల వారసత్వాన్ని రక్షించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భాషా అభివృద్ధి, సాంస్కృతిక అవగాహన పెంపుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయుక్తం అన్నారు. పాఠశాల తరపున భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు పూర్తి మద్దతు అందిస్తామన్నారు. మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ హేమలత మాట్లాడుతూ ఇలాంటి



సాంస్కృతిక, విద్యా సంబంధిత పోటీలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో కూడా మా సంస్థ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, లక్ష్మీ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గంధంగూడ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమావాస్య చండీయాగం

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమావాస్య సందర్భంగా చండీయాగం నిర్వహించారు. 13 అధ్యాయాలు 700 శ్లోకాలుతో వేదపండితులచే ఆర్యవైశ్య సపరివారం ఘనంగా నిర్వహించుకున్నారు. దాదాపుగా 300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. గణపతి హోమం, ప్రతి అమావాస్య రోజు చండీహోమం సంకల్పించారి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మణికొండ కార్యవర్గ సభ్యులు, రేణుక ఎల్లమ్మ దేవాలయ కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య లంగర్‌హౌస్ కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య కాటేదాన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని జయంతోత్సవాలకు ఆహ్వానించిన కమిటీ సభ్యులు





గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలను లకిశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్‌లు ఆధ్వర్యంలో వారిని కలిసి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానపత్రిక అందజేశారు. తప్పకుండా ఉత్సవాలకు హాజరవుతానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్‌కుమార్, పంబాల రాజు, గడ్డం సామెల్, పచ్చ శ్రీనివాస్, నోముల రాముయాదవ్, అక్కెం రఘుయాదవ్, అరుణ్‌ముదిరాజ్, మహేష్, ఆదిరాల రవి, జోగి శ్రీనివాస్, ఎడ్లకాడి చంద్రశేఖర్, అసునూరి బాబురావు, బర్ల సుమన్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్ధన్, గౌతమ్, గుంటి రమేష్, నర్సింగ్‌రావు తదితరులున్నారు.

# చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలి....

.రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు కమాన్పూర్.తాసిల్దార్ ముత్యాల వాసంతి

మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక

ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా

తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోమార్చి-29: చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం, మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం, నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు. చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. కుమార్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు. మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ, 500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు. రైతులకు ఒక గింజ కూడా తాళ్ళు కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.

ఉద్యమ సమయంలో కూడా కమాన్ పూర్ మండలానికి జూనియర్ కళాశాల, జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ, 130/32 సబ్ స్టేషన్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నేడు కమాన్ పూర్ మండలం తో పాటు రామగిరి, ముత్తారం మండలాల్లో కూడా నూతన తహసిల్దార్ కార్యాల భవనాలను నిర్మిస్తున్నామని , మంథని లో డివిజన్ కు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు.

అనంతరం రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు, 67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు, 30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు, 35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు, 80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ లు %ంవ జూ.తీ% కే చక్రవర్తి ఈ ఈ పి పి ర్.గిరీష్ బాబు, డి ఈ.నవీన్ కుమార్ ఏసిపి మడత రమేష్ సిఐ ప్రసాద్ స్థానిక ఎస్సై ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు, ప్రజా ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు జిల్లా పార్టీ నాయకులు సుర సమ్మయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్క రవి సర్పంచులు ఎంపీటీసీలు కోలేటిమారుతి ఇనగంటి భాస్కర్ రావు మల్యాల మల్లేష్ ఆటో రాజేష్ కోలేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## మణికొండలో అమావాస్య అన్నప్రసాద సేవ

గండిపేట్(క్రైం మిర్రర్): అమావాస్య పూజలు శనివారం ఘనంగా జరిగాయి. మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కార్యాలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతది అమావాస్య రోజు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. మణికొండ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదానం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఓలం యాదగిరి తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



చండూరు, క్రైమ్ మిర్రర్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శనివారం చండూరులోని జామే మసీద్ లో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇట్టి ఇఫ్తార్ విందులో ప్రభుత్వ అధికారులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని ఈ సందర్భంగా రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తహసిల్దారు ,డిప్యూటీ తహసిల్దార్లు,ఆర్ఐలు, మత గురువు ముజాహిద్ ,ఖమ్రుద్దీన్ ,నిరంజన్ అలీ, ఎజాస్, కరెంటు షరీఫ్, షజ్జు, జిన్నా, సయ్యద్ జావేద్, ఖలీల్, సాదక్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డికి పిఆర్టీయూ సన్మానం...

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మర్రిగూడ మండల పిఆర్టీయు శాఖ ఆధ్వర్యంలో, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్రిగూడ మండల పిఆర్టీయు అధ్యక్షుడు పాల్వాయి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు అందాల్సిన డిఏలను అందేలా కృషి చెయ్యాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఈ వేసవికాలంలో బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో సబిత, లింగస్వామి, అంజయ్య, రఘు వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అందెల శ్రీరాములు వ్యాఖ్యలను ఖండించిన గులాబీ శ్రేణులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంటి పన్నుల విషయంలో రాద్ధాంతం చేస్తూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అవగాహన రాహిత్యంతో చేసిన వ్యాఖ్యలను ఖండించిన మీర్పేట్ కార్పొరేషన్ గులాబీ శ్రేణులు. శ్రీరాములు యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, వాట్సాప్ యూనివర్సిటీ కి అలవాటు పడ్డ ఈ బీజేపీ అంధ భక్తులకు జ్ఞానోదయం కలిగి ప్రజాస్వామ్య పద్ధతిలో మాట్లాడాలని గులాబీ శ్రేణులు హితువు పలుకుతూ భవిష్యత్తులో ఇలాంటి చౌక బారు విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మైనార్టీ నాయకులు పఠాన్ పాషా

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇఫ్తార్ విందులో మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి సిడిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి హాజరు కాగా పాలేరు నియోజకవర్గ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మైనార్టీ నాయకులు పఠాన్ పాషా వారికీ ఖర్జూరాలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.





## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్ మార్చ్ 29 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం వంటి కార్యకలాపాల పైన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం చట్టారీత్యా నేరమని ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు మందమర్రి సర్కిల్ కార్యాలయం ఆవరణలో మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గత వారం రోజులలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ కేసులు కాబడిన 42 మందికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.మందమర్రి సర్కిల్ పరిధిలో గత కొంతకాలంగా డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వ్యక్తులను గుర్తించి, వారి పైన చట్టరీత్యా కేసులు నమోదు చేసినట్లు సూచించారు. కేసులు నమోదు చేయడమే కాకుండా అటువంటి వ్యక్తులలో మార్పులు తీసుకురావడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపితే, డ్రైవర్ నియంత్రణ కోల్పోవచ్చు, తద్వారా ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం లేదా తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం ఉన్నట్లు వివరించారు.ఇకమీదట ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగిస్తూ ఇలాంటి వ్యక్తులలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తూ, మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తుల పైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనట్లు సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాశిపేట ఎస్సై ప్రవీణ్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, మందమర్రి అదనపు ఎస్ఐ ఎన్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆర్టీవో రంగారావు

పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో : పెద్దపల్లి జిల్లా ప్రాంత ప్రజలకు కష్టమర్లకు ఆర్టీవో రంగారావు పెద్దపల్లి మోటార్ వెహికల్ నడిపే కష్టమర్లకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆశ్చర్యాలతో పెద్దపల్లి ప్రజలు కష్టమర్లు వ్యాపారదారులు అందరు బాగుండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్న మీ ఆర్టీవో డిస్టిక్ ఆఫీసర్ రంగారావు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## మిర్యాల లింగమ్మ యాదిలో తనయుడి సేవలు..



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని వట్టిపల్లి గ్రామస్థులైన మిర్యాల రఘురాములు తల్లి మిరియాల లింగమ్మ అయిదవ వర్ధంతి సందర్భంగా, వట్టిపల్లి పాఠశాల విద్యార్థులందరికీ రఘురాములు నోట్ బుక్స్ అందించారు.. ఇలా ఏదో ఒక సందర్బంలో ఆయన విద్యార్థులకు తమ వంతు సాయంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, నేటి విద్య భవిష్యత్తును నిర్ణయిస్తుందని, చెడు మార్గంలో నడవకుండా విద్యార్థులు మంచి మార్గంలో నడిచి, కన్న తల్లితండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించాలి : ధరంకర్ కిషోర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలంటూ మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపిన దరంకార్ కిషోర్. కార్పొరేషన్ పరిధిలో భారీగా పెంచిన ఇంటి పన్నులతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని లేనిచో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని ధరంకర్ కిషోర్ తెలిపారు.



## అంబిటస్ ది స్కూల్ పై వస్తున్న వదంతులు పూర్తిగా అవాస్తవం : అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబిటస్ ది స్కూల్ పై వస్తున్న వదంతులు పూర్తిగా అవాస్తవమని అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... అంబిటస్ ది స్కూల్ పై వస్తున్న వదంతులు పూర్తిగా అవాస్తవమని, పాఠశాల భవనం, పాఠశాల నడుపుటకు కావలసినటువంటి పూర్తి అర్హతలు పొంది పాఠశాలను నడుపుతున్నామని వారు అన్నారు. కావాలనే కొంతమంది కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాఠశాలకు సంబంధించినటువంటి పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. పాఠశాల ఏర్పాటుకు అర్హత ఉన్న పత్రాలు తమ పాఠశాల కార్యాలయంలో నోటీసు బోర్డు నందు అందరికీ కనిపించే విధంగా ప్రదర్శనగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంబిటస్ ది స్కూల్ పై వస్తున్నటువంటి వదంతులపై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవ్వకూడదని ఈ సందర్భంగా పత్రిక కు ఇచ్చిన ప్రకటన ద్వారా అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు
- భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు
- ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరాలి



ఖమ్మం : ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు పాత్రికేయులకు రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా తల్లాడ పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక కొత్తగూడెం అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక కొత్తగూడెం అశ్వారావుపేట వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు.కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు. అమరావతి- భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని హైదరాబాద్ - ఇల్లెందు - భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం- ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించామన్నారు.గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు.సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహరావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి డి ఎం అండ్ హెచ్ ఓ అన్న ప్రసన్న

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పియన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమీషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారు అని అన్నారు.జిల్లాలో (31) స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. 15 కేంద్రాలకు నోటీస్ లు జారీ చేశాము అని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు మరియు సహకారాన్ని అందిస్తాము అని అన్నారు. ఈ సమావేశంలో డా.శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్., డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. శ్రీదేవి , గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్), శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అధ్యక్షులు, శ్రీమతి సరస్వతి, జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గోన్నారు.

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య,శాఖ అధికారి పెద్దపల్లి**

## ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉంది

ఎమ్మెల్యే వేముల వీరేశం




చిట్యాల క్రైమ్ మిర్రర్: ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామన్నపేట,చిట్యాల,నార్కెట్‌పల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,సిఐ కైకూరు నాగరాజు,తహసిల్దార్ కృష్ణా నాయక్,ఎస్సై నకిరేకంటి ధర్మ, కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య,ఎండి ఇబ్రహీం,కోనేటి యాదగిరి,బొబ్బలి రామిరెడ్డి,యాకరి లింగస్వామి,బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కోసానం అశోక్ ,రాజు సల్ల, కల్లెం నరసింహ,ముబీన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖః సంతోషాలతో జీవించాలి

**రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.**



**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖః సంతోషాలతో జీవించాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉగాది పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజలంతా బంధుమిత్రులతో, ఆనందోత్సాహాలతో, సాంప్రదాయబద్ధంగా ఉగాది పండుగను జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు.



## ఉరి వేసుకోని మహిళ ఆత్మహత్య



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఓ గృహిణి ఫ్యాన్‌కు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అమిష్ లోయ్, పింకీ(30) భార్యభర్తలు. వీరు అత్తాపూర్‌లోని హుడా కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరు ప్రేమించి కుటుంబ సభ్యుల అనుమతితో రిజిస్టార్ వివాహం చేస్తున్నారు. కొంత కాలం సజావుగా సాగిన వీరి కాపురంలో గోడవలు ప్రారంభమైయ్యాయి. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతుండడంతో తట్టుకోలేక శనివారం ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## రైతు శిక్షణ కార్యక్రమ

గండిపేట్(క్రైం మిర్రర్): శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని కూరగాయల పరిశోధన స్థానం వారి ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం బహదూర్గుడ, మంకల్, లక్ష్మీ తండా గ్రామాలకు చెందిన ఎస్సీ రైతులకు దుంప పంటల సాగులో మెలకువల గురించి రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రైతు శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు . అనంతరం తెలంగాణలో దుంప పంటల సాగు, ఆవశ్యకత గురించి మాట్లాడారు. పోషక ఆహార లోపాలను, ఆహార కొరతను అధిగమించడానికి దుంప పంటలు ఎంతగానో మేలు చేస్తాయని వివరించారు. కూరగాయల పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ చేమ, మొరంతీగ యాజమాన్య పద్ధతుల గురుంచి వాటితో చేసే విలువ ఆధారిత ఉత్పత్తుల గురుంచి వివరించారు. వీటిని తక్కువ పెట్టుబడితో అధికంగా లాభాలు వచ్చే అవకాశాల గురించి తెలిపారు. విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్డాక్టర్ ఏ. భగవాన్, జోనల్ హెడ్ డాక్టర్ టి. సురేష్ కుమార్ రెడ్డి ,ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ డి. అనిత కుమారి , కూరగాయల పరిశోధన స్థానం డాక్టర్ పి ప్రశాంత్, అసోసియేట్ డీన్ కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ రాజేంద్రనగర్, డాక్టర్ ఆర్ ప్రీతం గౌడ్ సీనియర్ శాస్త్రవేత్త, డాక్టర్ వీర సురేష్ దుంప పంటల శాస్త్రవేత్త, కూరగాయల పరిశోధన స్థానం తదితరులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ రైతులందరికీ చేమదుంప, మొరం తీగ లను అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు ముఖాముఖిగా సలహాలు సూచనలు ఇచ్చారు.

## మంచిరేవులలోని అరోస్ హాస్పిటల్‌ను సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు



గండిపేట్(క్రైం మిర్రర్): రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవులలోని ఆరోస్ హాస్పిటల్‌ను శనివారం వైద్యాధికారి బృందం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరోస్ హాస్పిటల్ యాజమాన్యం వారు ఆసుపత్రి పర్మిషన్ రెన్యువల్ కోసం సమర్పించిన డాక్యుమెంట్లలో సమర్పించిన రెంటల్ డీడ్ ఫోర్జరీ డాక్యుమెంట్‌గా విచారణలో తేలిందన్నారు. బిల్డింగ్ యాజమాని ఆసుపత్రి వారు సమర్పించిన రెంటల్ డీడ్ నకిలీదని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రికి ఉన్న అనుమతులను 19 మార్చి 2025న రద్దు చేయడం జరిగిందన్నారు. రద్దు చేసిన అనంతరం అనుమతులు తిరిగి పొందెంత వరకు ఆసుపత్రిని మూసి ఉంచాల్సిందిగా నోటీసులు జారీ చేశామన్నారు. ఆసుపత్రి యాజమాన్యం వారు ఆసుపత్రిని మూసి వేయకుండా కొనసాగిస్తున్నందున శనివారం ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తనిఖీలలలో ఐదుగురు ఆర్ఎంపీలను నకిలీ వైద్యులుగా గుర్తించి పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ ఆర్ఎంపీలపై పోలీసులు కేసులు నమోదైనప్పటికి క్లీనిక్‌లు కొనసాగిస్తున్నారన్నారు. క్లీనిక్‌లు కూడా ఎలాంటి అనుమతులు, అర్హతలు లేకుండా క్లీనికల్ కొనసాగిస్తున్నందున క్లీనికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం%-%2010 ప్రకారం సీజ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పాల్గొన్నారు.

# చౌటుప్పల మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి

**చౌటుప్పల మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి సాగు, త్రాగునీరు అందించి మండల ప్రజలను, రైతులను ఆదుకోవాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



**చౌటుప్పల్, మార్చి 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి సాగు, త్రాగునీరు అందించి రైతులను, ప్రజలను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్ లో నిధులు ప్రకటించి కేటాయించాలని అన్నారు. చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమాల్లో భాగంగా పంతంగి నుండి చౌటుప్పల్ వరకు పాదయాత్ర నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో వి శేఖర్ రెడ్డి కి పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాంగిర్ మాట్లాడుతూ... అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెట్టింపు పెన్షన్, ప్రతినెలా ప్రతి మహిళ లకు 2500/- రూపాయలు, ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు, రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలో ని లవని పట్టా భూములు ధరణి లో నిషేధిత జాబితాలో ఉన్నందున రైతులు చాలా ఇబ్బంది గురవుతున్నారన్నారు. రైతులకు ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలని అన్నారు. మందోళ్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నెం 458, 327, 289 ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మందోళ్ల గూడెం గ్రామానికి సింగరాయ చెరువు నుండి సాగునూరు అందించి, ఈ నిరుపేద రైతులకు భూ సమస్యలను పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని కోరారు. చౌటుప్పల్ లో నూతనంగా నిర్మాణం జరుగుతున్నటువంటి వంద పడకల హాస్పిటల్ భవన సముదాయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మండలానికి సాగు, త్రాగు నీరు ను పాలమూరు రంగారెడ్డి గోదావరి కృష్ణ జలాల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. పిలాయిపల్లి కాల్వ నుండి పిల్ల కాలువల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని, ఎండిన పంటలకు నష్ట పరిహారముగా ఒక్క ఎకరానికి 30వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీసం మద్దతు ధర ఒక క్వింటాకు వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతులందరికీ రెండు లక్షల కు పై ఉన్న రుణమాఫీ చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కోరిన అందరికీ పని కల్పించాలన్నారు. రోజుకు ఎనిమిది వందలు దినసరి కూలీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, రాజీవ్ వికాస్ పథకం మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో మంచినీరు, కరెంట్ సమస్యలు, అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. రేషన్ దుకాణాలలో ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలన్నారు. మారుమూల తండాలలో నూతన రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక పరిశ్రమలలో వెదజల్లే వ్యర్థాలను, వాయు కాలుష్యాన్ని అరికట్టాలని స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో లేఅవుట్ 10% భూములు గ్రామ పంచాయతీ కి రిజిస్ట్రేషన్ చేయాలని, గ్రామకంతం ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. పై సమస్యలన్నీ సిపిఎం పోరు యాత్ర ద్వార గుర్తించిన స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష, రాగిరు కిష్టయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, పొట్ట శ్రీను, పల్లె మధు కృష్ణ, బోదాసు వెంకటేష్, ఆదిమూలం నందీశ్వర్, మీసాల శీను, కొంతం సుశీల, రోడ్డ సోని, చెరుకు లక్ష్మమ్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చిరిక అలివేలు, శాఖ కార్యదర్శిలు రత్నం శ్రీకాంత్, గంగని మహేష్, జక్కిడి రమణారెడ్డి, కంచర్ల రాజు, నేరడి మహేష్, రాజు, కంచర్ల రాజు, బాలగోని బాలరాజు, గంగిడి శ్రీనివాస్ రెడ్డి, ఇటబోయిన శేఖర్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, పల్లె శివకుమార్, జంగిలి కృష్ణ, ఎలుకరాజు యాదగిరి, యాట బాలరాజ్, యాట అశోక్, లక్ష్మారెడ్డి, చప్పిడి భూపాల్ రెడ్డి, జంగిలి మహేష్, జంగిలి సాయి, నీల రవికుమార్, మంద బుచ్చిరెడ్డి, మానే కుమార్, కొండే అంజయ్య, డివైఎఫ్ఐ సుజిత్, ఎస్ఎఫ్ఐ శ్రీను, రాపోల్ పద్మ, ఎలకరాజు సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షరా కళ భారతి సాహిత్య సంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ వేడుకలు

**శ్రీ విశ్వావసు నామ ఉగాది స్వాగతం కవి సమ్మేళనము**

**అక్షర సేవ అక్షర సాహితి, ఆధ్యాత్మిక సేవ, సిద్ధాంత కౌముది, యక్షగాన కళా రత్న, పురోహితరత్న రాచకొండ అనంత ఆచార్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం**





**చౌటుప్పల్, మార్చి 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అక్షరా కళ భారతి సాహిత్య సంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విశ్వావసు నామ ఉగాది స్వాగతం కవి సమ్మేళనము, అక్షర సేవ అక్షర సాహితి, ఆధ్యాత్మిక సేవ, సిద్ధాంత కౌముది, యక్షగాన కళా రత్న, పురోహితరత్న రాచకొండ అనంత ఆచార్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నీ పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య (కవి, రచయిత), జ్యోతి ప్రకాశం చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరెళ్ళ మాట్లాడుతూ... తెలుగు భాషకు తెలుగు సంస్కృతికి పట్టాభిషేకం చేయాలన్నారు. తెలుగు భాష పైన అభిమానము పెంచుకోవాలన్నారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అలిసేరి గోవర్ధన్ మాట్లాడుతూ... తెలుగు భాషలోని మాధుర్యం మాట్లాడుతున్నప్పుడు వెలువడుతున్న ధ్వని తరంగాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రపంచంలో ఏ భాషకు లేని ప్రత్యేకత తెలుగు భాషకు ఉన్నదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలలో కొంతవరకు తెలుగు ఎడల అభిమానం ఉన్నప్పటికి ఉన్నత ఉద్యోగాలు సాధించుటకు ఆంగ్ల మాధ్యమం అవసరమని అపోహలో పిల్లలు పిల్లల తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. సాహిత్య సంస్కృతిక సంస్థలు ప్రజలలో అవగాహన కలిగించడానికి కృషి చేయాలన్నారు. అక్షర సేవా పురస్కార గ్రహీత గుమ్మి రాంరెడ్డి మాట్లాడుతూ.. పల్లెల్లో ఇంకను జానపద కళలు జీవముతో ఉండడానికి సామాజిక సంస్థలు కృషి ఉన్నదని అన్నారు. భాషా సాహిత్య కళలు రచనలు వెలుగులోకి రావాలన్నారు. అక్షర సాహిత్య పురస్కారం డాక్టర్ దాసోజు పద్మావతి కి శ్రీ క్రోధి నామ అక్షర సేవా పురస్కారం వనం చంద్రమౌళి కి, శ్రీ నామ అక్షర సాహితీ పురస్కారము దండమూడి శ్రీచరణ్ కు అందజేయడం జరిగింది. ఆధ్యాత్మిక సేవా పురస్కారం సంస్థాన్ నారాయణ పురమునకు చెందిన సాధు వెంకన్నకు, యక్షగాన కళా రత్న పురస్కారం యాట వెంకటేశ్ కు, పురోహిత సిద్ధాంత కౌముది పురస్కారం బ్రహ్మశ్రీ రాళ్ల శివ రామాచార్యులకు అందజేశారు. పురోహిత రత్న రాచకొండ అనంత ఆచార్య పురస్కారమును సంగారెడ్డికి చెందిన మహమ్మద్ షరీఫ్ కు, హైదరాబాద్ కు చెందిన రమాదేవి కులకర్ణి లకు అందజేశారు. ఈ కార్యక్రమమునకు సంస్థ అధ్యక్షులు మోటా సత్తయ్య అధ్యక్షత వహించారు. బడుగు శ్రీరాములు స్వాగతం చేశారు. అనంతరం శ్రీ విశ్వావసు నామ ఉగాది సంబరాలలో బాగంగా ఎడ్ల హిమబిందు రెడ్డి ఆద్వర్యంలో కూచిపూడి నృత్య పాఠశాల విద్యార్థులు నృత్య గానం చేస్తూ తెలుగుతనము ఉట్టిపడేలా చిన్నారులు నాట్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య, పున్న సత్యనారాయణ షేక్ కాజా, యూసుఫ్, గుండు వెంకటేశం, గోశిక బాల నరసింహ, సునీత, కాసోజు విధ్యారాణి, జయప్రకాష్, బొబ్బిళ్ళ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టిడిపి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు: కుందారపు కృష్ణమాచారి**

**మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు: బడుగు లక్ష్మయ్య**



చౌటుప్పల్, మార్చి 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ జెండాను టిడిపి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి ఆవిష్కరించారు. అనంతరము కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహమునకు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కేకులు కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. సభా అధ్యక్షులుగా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు: బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో కృష్ణమాచారి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా నిర్మాణము జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలలోనే ప్రభుత్వంలోకి తీసుకొచ్చిన ఘనత రామారావు కి దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. అనంతరము ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్యగారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో సభ్యత్వ పెద్ద ఎత్తున చేపించిన కార్యకర్తలను, నాయకులను ఆయన అభినందించారు. మునుగోడు నియోజకవర్గం, భువనగిరి పార్లమెంట్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రెండవ స్థానంలో నిలిచిందని, తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల్లో 19వ స్థానం దక్కించుకుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తకు మనస్ఫూర్తిగా మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు యాదవ్, వర్కాల వెంకటేష్ గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, మారగోని అశోక్ గౌడ్, ఎడ్ల రామిరెడ్డి, తడక కోటేశ్వర్, గుర్రం నరసింహ, నూనె వెంకటేశం, ఉపేంద్ర చారి, ముత్యాల పాపిరెడ్డి, యాట వెంకటేశం, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, బోసి నరసింహ, దాచేపల్లి శ్రీమన్నారాయణ, గుర్రం యాదగిరి, ఆకుల శంకరయ్య, ఎర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జర మా గ్రామాన్ని లెక్కలోకి తీసుకోండి సారు..

**గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహదేవ్ పూర్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పాల్గొన్న మంత్రి దుద్ధిల్లా శ్రీధర్ బాబును కలిసిన సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి గ్రామ సమస్యల గురించి మరియు అభివృద్ధి కార్యక్రమాలు నుంచి క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది ఈ సందర్భంగా సమస్యలకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. పర్యటన అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డిల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని బడంగ్ పెట్ మున్సిపల్ కమిషనర్

**బడంపేట్ కమిషనర్ నిర్లక్ష్య ధోరణిపై బీజేపీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం..**

**ప్రజలకు కమీషనర్ అందుబాటులో ఉండాలిః రాళ్లగూడెం రామకృష్ణ రెడ్డి**



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్). : మహేశ్వరం నియోజకవర్గం బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రజలకు అందుబాటులో లేరని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ బడంపేట్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆక్షేపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజల కష్టాలను వింటూ,వాటికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఉన్న కమిషనర్ కార్యాలయంలో హాజరు కాకపోవడం అత్యంత నిర్లక్ష్యంగా ప్రజావ్యతిరేకంగా మారిందన్నారు ఎన్నో సమస్యలతో మున్సిపల్ కార్యాలయాన్ని ఆశ్రయించే ప్రజలు కమిషనర్ ని కలవలేక వెనుదిరిగే పరిస్థితి ఏర్పడిందని ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత పొందేందుకు కమిషనర్ హాజరు వివరాలను ఆర్ టీ ఐ (సమాచార హక్కు చట్టం) ద్వారా అధికారికంగా కోరినట్టు రాళ్లగూడ రామకృష్ణారెడ్డి తెలిపారు.ప్రజా ప్రతినిధులను పట్టించుకోకుండా ప్రజలే ఎన్నుకున్న స్థానిక సంస్థలపై ఆధికారం చెలాయించే అధికారుల నిర్లక్ష్యాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.కమిషనర్ తక్షణమే కార్యాలయంలో అందుబాటులోకి రాకపోతే,బీజేపీ ప్రజల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉందని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించబోమని బీజేపీ హెచ్చరిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.సైదులు, మహేశ్వరం మధుసూదనా చారి, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**చౌటుప్పల్ క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ యంజాల ప్రవీణ్**



**చౌటుప్పల్, మార్చి 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మా క్రైమ్ మిర్రర్ పాఠకులకు, వివిధ శాఖల అధికారులకు, వివిధ పార్టీల నాయకులకు, పాత్రికేయ మిత్రులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ.. మా క్రైమ్ మిర్రర్ పేపర్ ను మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల వ్యాప్తంగా అగ్రస్థానంలో నిలబెట్టిన మీ అందరికీ క్రైమ్ మిర్రర్ చీఫ్ ఎడిటర్ మకాం గంగాధర్ నేత తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మండల వ్యాప్తంగా ఉన్న పాఠకులందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ.. ఉగాది పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ మీ చౌటుప్పల్ క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ యంజాల ప్రవీణ్.

# మణికొండ బీఆర్ఎస్ యువ నాయకుడు గుట్టమీది రాఘవేందర్ జన్మదిన వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాటీ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుట్టమీది రాఘవేందర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు ఆయనను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్‌కట్ చేయించి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, కుంబగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, షేక్ ఆరీఫ్, జై, భానుచందర్, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, సాయి, మహేష్, విజయ్, మోహన్‌సింగ్, దేవేందర్, పింటో తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నేతలు

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను శాలువాతో సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



క్రైమ్ మిర్రర్, నాంపల్లి : నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ ను ఎంఎల్ఏ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఎంపికైన సందర్భంగా శనివారం నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు నల్గొండ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారితో మండలానికి సంబంధించిన పలు సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడితో పాటు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య , మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ యాదవ్ , రేవల్లి కొండల్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదేపాక నాగరాజు.. తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాంపల్లి లో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ ది

## టి ఎన్ టి యు సి రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి



క్రైమ్ మిర్రర్, నాంపల్లి: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి ఎన్ టి యుసి రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొలను వేణుగోపాల్ రెడ్డి , ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోసుకొండ వెంకటేష్ పాల్గొని నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడమే కాకుండా పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి, పేద ప్రజలకు అందుబాటులో ఉండే మండలిక వ్యవస్థను ఏర్పాటు చేయడం ఒక గొప్ప నిర్ణయం మని, రానున్న స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మేకల యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు నరేష్, ఎద్దుల రాములు, పూలె ప్రకాష్, చిర్ర యాదయ్య శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు,

## ఘనంగా అన్న వితరణ కార్యక్రమం

## అన్నదానం కోటి గోవుల దాన ఫలితంతో సమానం

## దానాలన్నింటిలోకెల్లా అన్నదానం మిన్న”



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్) : అమావాస్య సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కండేయ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ దేవాలయంలో ప్రతి అమావాస్యకు అన్న విరతణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అన్న విరతణ కార్యక్రమానికి సహకరిస్తున్న కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, మునిగ పాటి విష్ణు, వర్కల చందు, శిదం దాస్ నరేందర్, కోట శ్యాం కుమార్, ముసం నరేష్, కైరం కొండ శంకర్,నరసింహ, కోట పవన్ కుమార్, శిరం దాస్ ప్రభాకర్, వై భాస్కర్,ఎస్ మల్లేష్,విజయ్ కుమార్, ఆర్ నవీన్, శశిరాజ్,భానుచందర్, రాజు, చిన్న బాయ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు..................



# హైదర్షాకోట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉగాది సంబరాలు

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలకు అనుగుణంగా నృత్యాలు చేసి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మనాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలకు కృషి

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలకు ఉన్న ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కెకె%-%1 కాలనీలో చాలా సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్డు, పార్క్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. పాత నీటి సమస్యలను తొలగించడానికి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బైరాగిగూడ, శ్రీనివాసనగర్, బీజేఎంసీలో ఉన్న కొత్త నీటి రిజర్వాయర్లు ప్రారంభించాలని కోరారు. వచ్చే వారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి దానిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. శ్రీనివాసనగర్ కాలనీలో చాలా సంవత్సరాలుగా నీటి పైపులైన్ వేయడం లేదని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దష్టికి తీసుకువెళ్లడంతో ఆయన జలమండలి మేనేజర్‌తో మాట్లాడి తనిఖీ చేసి పనులను ప్రారంభించాలని ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, ఏసీఎఫ్ అధ్యక్షులు వినయ్‌రెడ్డి, ప్రధాన సలహాదారులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, రాధాకృష్ణ, ఫ్రాన్సిస్, ప్రసాద్‌రెడ్డి, హేమశేఖర్, వినయ్‌పద్మనాభన్, మహేందర్‌రెడ్డి, శశిరెడ్డి, నర్సింహులు, రవిరాజా, రామన్న తదితరులున్నారు.

# చౌటుప్పల్ పట్టణ ప్రజలకు శ్రీ విశ్వావసు ఉగాది శుభాకాంక్షలు: సిఐ మన్మథ కుమార్




చౌటుప్పల్, మార్చి 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): కొత్త లక్ష్యాలు, ఉన్నత ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలని ఆకాంక్షిస్తూ సిఐ మన్మథ కుమార్ శ్రీ విశ్వావసు ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో చౌటుప్పల్ మండల, మునుగోడు నియోజకవర్గ రైతులు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు, తదితర అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివృద్ధి పథాన నడావాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రజలు ప్రశాంతంగా జీవించాలని, ప్రజలకు ఏ కష్టం, ఇబ్బంది వచ్చినా మీ వెంటే ఉంటామన్నారు. ప్రజలు కూడా పోలీసుశాఖతో సహకరించాలని కోరారు. గతేడాది చేదు జ్ఞాపకాలకు వీడ్కోలు పలికి.. శ్రీ విశ్వావసు ఉగాది నూతన సంవత్సరంలో సరికొత్త ఆశలతో ముందుకు సాగాలని సిఐ మన్మథ కుమార్ ఆకాంక్షించారు.

# భాజపా ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ దరఖాస్తుల సేకరణ

## చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత



**చౌటుప్పల్, మార్చి 29, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచింది.ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చిన్నకొండుర్, ఎల్లంభావి గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన, కంది లక్ష్మరెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, బోయ సంజీవ, దిండు భాస్కర్, పబ్బు వంశీ,పూర సృజన్ కుమార్, కొండూరు వికాస్, గాదె రాజు, కాయితీ ముత్యాలు, దేవరకొండ కనకాచారి, చింతపల్లి వినయ్, బాతరాజు సైదులు, ఎరుకల స్వామి, చీమకండ్ల మధు, బక్క యాదయ్య, ప్రసాదం రవి, శివ కేశవ్, సైదాచారి, బాలాచారి, గజ్జెల సాయి, నత్తి కృష్ణ, దోర్నాల సాయిరాం, బాలాచారి, గౌరవ్, దోర్నాల ప్రశాంత్, పొట్టబతిని బాలరత్నం, కొంగరి వేణు, నామాని నరేష్, కొయ్యడ స్వామి కుమార్, పన్నాల యుగంధర్ రెడ్డి, కంది దాన రెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి, సర్కంటి సంజీవరెడ్డి, జల్ల శోభన్, పిల్లలమర్రి శ్రీనివాస్, కంకాల గణేష్, కంది మల్లారెడ్డి, గుర్రం లింగారెడ్డి, గుర్రం భాస్కర్ రెడ్డి, కంది సంతోష్ రెడ్డి, కంకల రామలింగం, కంకల మహేష్, తాటి శివ, కంకల భాస్కర్, కంచరకుంట్ల వెంకటరెడ్డి, కొయ్యడ వేణు గౌడ్, ఏలే మురళి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.